


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 36 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 12 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## ఓడి గెలవొచ్చు..

# గెలిచి ఓడొచ్చు

### అమెరికా ఎన్నికల విడ్డూరం



**వాషింగ్టన్ :** అమెరికా అంటే డాలర్ డ్రీమ్స్.. ప్రపంచంలో ఏ మూలన ఉన్నవారైనా ఆ అగ్ర రాజ్యంలో కొలువు చేయాలన్న కలలు ఉన్నవారే.. ప్రపంచంలో ఏం జరిగినా అమెరికాకు సంబంధం ఉన్నట్లే అనిపిస్తుంది. అలాంటి అమెరికాలో ఇప్పుడు ఎన్నికల కోలాహం కొనసాగుతోంది. వచ్చే నెల 5న అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓవైపు, డెమోక్రాట్ల అభ్యర్థిగా భారత సంతతికి చెందిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మరోవైపు.. ఇలాంటి సమయంలో అత్యంత ఆసక్తికరంగా మారాయి ఎన్నికలు. అయితే, అమెరికా ఎన్నికల్లో ఓ విచిత్రం ఉంది.. అదేమంటే..? ఓట్లు ఎక్కువ వచ్చినా.. భారత్ వంటి దేశంలో ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు ఎక్కువ వస్తే వారే విజేత. కానీ, అమెరికాలో మాత్రం అలా కాదు.. అక్కడా ఇక్కడా ప్రజాస్వామ్యమే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోవచ్చు! తక్కువ వచ్చినవారూ అధ్యక్షులు కావొచ్చు. గతంలో ఇలా జరిగింది కూడా. కాగా, అమెరికా ఎన్నికలు నాలుగేళ్లకోసారి మిగతా 2లో..

## షాయాజి షిండే

# పొలిటికల్ ఎంట్రీ !



**ముంబై :** తన వినూత్న శైలి నటన, విభిన్న శైలి వాక్పటిమతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైన మరాఠా నటుడు షాయాజి షిండే రాజకీయాల్లోకి అడుగులు వేశారు. తన వినూత్న శైలి నటన, విభిన్న శైలి వాక్పటిమతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైన మరాఠా నటుడు షాయాజి షిండే రాజకీయాల్లోకి అడుగులు వేశారు. అతడు సహా పలు సినిమాల్లో విలన్‌గా నటించిన ఆయన ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన కల్యాణ్‌ను కూడా కలుసుకు న్నారు. తిరుమల లడ్డూ వివాదం తెరమీదికి వచ్చినప్పుడు.. తనదైన శైలిలో స్పందించారు. గుడికి వచ్చిన వారికి ప్రసాదంతోపాటు మొక్కలు కూడా ఇవ్వాలని, తాను మహారాష్ట్రలో అదే చేస్తున్నానని కూడా చెప్పుకొచ్చారు. పవన్ చేసిన ప్రాయశ్చిత్త దీక్షకు ఆయన మద్దతు కూడా తెలిపారు. ఇక, ఇప్పుడు షాయాజి షిండే.. రాజకీయాల్లో వచ్చారు. మహారాష్ట్రలో ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదట్లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. 288 స్థానాలు ఉన్న ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం.. అన్ని పార్టీలూ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో మంచి పేరు, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న షాయాజి షిండే.. రాజకీయంగా అడుగులు వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ)లో చేరారు. ఇది మాజీ సీఎం శరద్ పవార్ సొంత పార్టీ. అయితే మిగతా 2లో..

# కండిషన్ల ఉచితగ్యాస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్లను ఏడాదికి మూడేసి ఇవ్వడానికి నిర్ణయించింది. అయితే దానికి గట్టిగానే కండిషన్లు పెడుతోంది. ఎందుకంటే ఉచిత గ్యాస్ సిలిండర్లు అంటే ఒక్కోటి 800 ఉంది. మూడు కింద లెక్క కడితే ఏడాదికి ఉచితంగా 2400 రూపాయలు ఆ కుటుంబానికి అందినట్లే. మరి ఈ విధంగా చూస్తే సరైన అర్హతలు కండిషన్లు పెట్టకపోతే ఏపీలో కోటీ ముప్పయి లక్షల మంది ఉన్న తెలుపు రేషన్ కార్డు దారులందరికీ ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. వీరందరికీ ఇస్తే ఆర్థిక భారం తడిసి మోపెడు అయ్యేలా ఉందని అంటున్నారు. అందుకే ఈ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తూనే దానిని అందుకోవాలంటే ఉండాల్సిన అర్హతలు ఇవీ అని కండిషన్లు పెడుతోంది. కచ్చితంగా తెలుపు కార్డు దారులు అయి ఉండాలి. వారు ఏపీలోనే నివసిస్తూ ఉండాలి. వారు అల్పాదాయ వర్గాలకు చెందిన వారు అయి ఉండాలి. ఆ ఇంటిలో ఒక్కటే గ్యాస్ కనెక్షన్ ఉండాలి. అది కూడా వంట గ్యాస్ కనెక్షన్ అయి ఉండి తీరాలి. కమర్షియల్ గ్యాస్ కనెక్షన్ అయితే వారు అనర్హులు అవుతారు. ఇలా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తులను ఆన్ లైన్ విధానంలోనే ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఆన్ లైన్ లో దరఖాస్తు తో పాటు లబ్దిదారులు తమ మొబైల్ నంబర్‌ని ఇవ్వాలి. అలాగే విద్యుత్ బిల్లులను కూడా అందులో మిగతా 2లో..

# మోడీ బహూకరించిన కిరీటం చోరీ

### బంగ్లాకు భారత్ విజ్ఞప్తి!



ఢాకా : బంగ్లాదేశ్‌లో పలు హిందూ సంఘాలు ఇటీవల తీవ్ర ఆందోళనలు కూడా. ప్రస్తుతం బంగ్లాదేశ్ లో పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పే ఓ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మొన్న తీవ్రమైన రాజకీయ సంక్షోభాన్ని మిగతా 2లో..

# అణు యుద్ధం అంచున ప్రపంచం

### అటు ఇజ్రాయెల్.. ఇటు రష్యా



**వాషింగ్టన్ :** 2022 ఫిబ్రవరి 24.. సరిగ్గా రెండున్నరేళ్ల కిందట.. ఉక్రెయిన్ పై దాడిచేసిన రష్యా అణు బాంబు దాడి తప్పదని హెచ్చరించింది. ఆ మేరకు సన్నాహాలు కూడా చేసింది. వ్యూహాత్మక అణు బాంబు ప్రయోగానికి సిద్ధపడింది. తాజాగా తమ మిగతా 2లో..



## బీజేపీలో జనసేన

# విలీనం

### ఈ ప్రచారంలో నిజమెంత ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో జనసేన టీడీపీల మధ్య గ్యాప్ ఏర్పడిందా అంటే పుకార్లు అయితే అలా షికారు చేస్తున్నాయి. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేదు. ఆయనకు ఒంట్లో బాగాలేదు అన్నది కూడా నిజం. అయితే ఇటీవల పవన్ ప్రాయశ్చిత్త దీక్ష, తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభ తరువాత చంద్రబాబు పవన్ భేటీ అవలేదు అని అంటున్నారు. ఇక శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగింది అని చంద్రబాబు ఆరోపిస్తే ఆ మొత్తం వ్యవహారాన్ని పీక్స్ కి తీసుకుని వెళ్ళి పవన్ టీడీపీని ఇరకాటంలో పెట్టారని ప్రచారంలో మరో వార్త ఉంది. ఇవన్నీ ఇలా ఉంటే పవన్ ప్లస్ బీజేపీ 2029 నాటికి ఏపీతో పాటు దక్షిణాదిన బలపడేలా కొత్త వ్యూహం రచిస్తున్నాయని అంటున్నారు. అందుకే సనాతన ధర్మం అంటూ పవన్ ఒక అజెండా తీసుకున్నారని చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన టీడీపీ కూటమిలో కొనసాగితే ఇలాగే ఉంటుంది. అందుకే ఆయన ముఖ్యమంత్రిని చేసే బాధ్యతను బీజేపీ తీసుకుందని అంటున్నారు. బీజేపీ అజెండాతో సౌత్ ఇండియాలో ఆ పార్టీకి ఒక బ్రాండ్ గా మారేందుకు పవన్ సిద్ధం అయ్యారని అంటున్నారు. ఈ క్రమంలో బీజేపీలో జనసేన విలీనం ప్రచారం ముందుకు వచ్చిందని అంటున్నారు. ఒక రాజకీయ పార్టీని కొనసాగించడం ఈ రోజులలో కష్టం. వైసీపీ సైతం ఇపుడు ఓడాక తల్లకిందులు అవుతోంది. టీడీపీ 2019లో ఓడాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంది అని చెబుతారు. ఈ నేపథ్యంలో జనసేనను విలీనం చేసే విషయంలో సేనాని ఆలోచనలు ఎలా ఉన్నాయో తెలియదు కానీ చేస్తేనే మేలు అన్నది కూడా ఒక చర్చగా ఉందని అంటున్నారు. పవన్ మిగతా 2లో..

# లోకేష్ యాక్షన్ స్టార్ట్ అనేశారా?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

రెడ్ బుక్ అంటే అంత భయమెందుకు అంటున్నారు మంత్రి నారా లోకేష్. తప్పులు చేసిన వారే భయపడతారు అని ఆయన ఎద్దేవా చేశారు. తాను ఏపీ వ్యాప్తంగా పాదయాత్ర చేసినపుడు వంద సభలలో ఊరూరా తిరిగి ప్రశంగించానని ఆయన చెప్పారు. ఆ సమయంలో చట్ట వ్యతిరేకంగా వైసీపీ నేతలు చేసిన చర్యలు అన్నీ తన దృష్టికి వచ్చాయని వాటినే రెడ్ బుక్ లో పెట్టాను అని ఆయన చెప్పారు. అందువల్ల రెడ్ బుక్ యాక్షన్ ఆగేది కాదని ఆయన తేల్చి చెప్పారు. మా రెడ్ బుక్ చూసి బ్లూ బుక్ పెడతారో మిగతా 2లో..

# టీడీపీ కూటమికి మూడేళ్ళేనా ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రభుత్వం ఎన్నిక అయిన తరువాత అయిదేళ్ల పాటు అధికారంలో ఉంటుంది. కానీ ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం మూడేళ్ళు మాత్రమే ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. దానికి కారణం జమిలి ఎన్నికలు దేశంలో జరుగుతాయని పెద్ద ఎత్తున ప్రచారంలో ఉండడమే. జమిలి ఎన్నికలు అంటే లోక్ సభతో పాటు మిగతా 2లో..





## బాబు-జగన్

# దొందూ దొందే !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇద్దరూ రెండు ప్రాంతీయ పార్టీలకు అధినేతలు. ఇద్దరూ రాయలసీమకు చెందిన వారే. ఇద్దరిదీ సుదీర్ఘమైన రాజకీయ కుటుంబమే. వారే ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్. ఈ ఇద్దరి విషయంలో ఎన్నో భేదాలు ఉన్నాయి. అలాగే ఎన్నో పోలికలు ఉన్నాయి. ఈ ఇద్దరూ ఓటమిని అంగీకరించే పరిస్థితిలో లేరు. అది వారు చేసే ప్రకటనలను బట్టే తెలుస్తోంది. చంద్రబాబు అయినా జగన్ అయినా విజయాన్నే ఆస్వాదిస్తారు, ఆహ్వానిస్తారు మిగతా 2లో..



# పోలవరం... కండిషన్ల శాపం!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీకి జీవనాడి అనదగ్గ ఏకైక ప్రాజెక్టు పోలవరం. నిజానికి ఇది బ్రిటిష్ వారి హయాంలో 1940 టైం లో ప్రతిపాదించబడింది. అప్పట్లో రెండవ యుద్ధం గొడవలలో బ్రిటిష్ పాలకులు ఉండడంతో దీనిని టేకప్ చేయలేదు కానీ లేకపోతే ఏనాడో పూర్తి కావాల్సింది. చిత్రమేంటి అంటే దాదాపుగా ఎనిమిది దశాబ్దాలు నిండుతున్నా స్వతంత్ర భారతంలో ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేసుకోలేకపోవడం. ఈ ప్రాజెక్ట్ కి కదలిక తెచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అయితే విభజన తరువాత జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించి ఒక వరం ఇచ్చింది నాటి కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం. అయితే 2014 నుంచి అధికారంలో ఉన్న బీజేపీ మాత్రం ఎందుకో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఉదాశీనంగా వ్యవహరిస్తోంది అన్న విమర్శలు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయం నానాటికీ పెరిగిపోతోంది. అయినా కేంద్రం ఇచ్చేది మాత్రం పిసరంత మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## గెలిచి ఓడొచ్చు

జరుగుతాయి. అది కూడా నవంబరు తొలివారంలోనే కచ్చితంగా జరుగుతాయి. అక్కడి ప్రజలు పార్టీలు/అభ్యర్థుల వారీగా ఓట్లు వేస్తారు. అయితే, ఇక్కడ అధ్యక్ష ఎన్నికల వ్యవస్థ ఉన్నా ఓటర్లు మాత్రం అధ్యక్షుడిని ప్రత్యక్షంగా ఎన్నుకోరు. వారు వేసే ఓట్ల ఆధారంగా తొలుత ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధులు ఎన్నికవుతారు. ఇలా ఎన్నికయ్యేవారే ఎలక్టర్లు. వీరు డిసెంబరు 17న సమావేశమై అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. మొత్తం 538 ఎలక్టోరల్ సీట్లకుగాను... 270 మద్దతు లభించినవారు అధ్యక్షులవుతారు. రాష్ట్రానికి ఇన్ని.. జనాభా ప్రాతిపదికన అమెరికా 50 రాష్ట్రాల సమాహారం. వీటిలోని జనాభా ఆధారంగా ఎలక్టోరల్ కాలేజీ స్థానాలు ఉంటాయి. సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన కాలిఫోర్నియాకు అత్యధికంగా 54, భారతీయులు అధికంగా ఉండే టెక్సాస్ కు 40 ఎలక్టోరల్ సీట్లు ఉంటాయి. జనాభా తక్కువగా ఉండే వ్యోమింగ్ కు మూడు ఎలక్టోరల్ ఓట్లు మాత్రమే ఉన్నాయి. పార్టీలు రాష్ట్రాల్లోని ఎలక్టర్లను ముందే నిర్ణయిస్తాయి. నవంబరులో జరిగే పోలింగ్ ఆధారంగా ఏ పార్టీకి ఎన్ని ఎలక్టోరల్ సీట్లు అనేది ఖరారవుతుంది. ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థికి ఆ రాష్ట్రంలోని ఎలక్టోరల్ కాలేజీ స్థానాలన్నీ వెళతాయి. కాలిఫోర్నియాలో కమలా కు సగం కంటే ఎక్కువగా 50.1 శాతం ఓట్లు (పాపులర్ ఓట్లు) వస్తే ఆ రాష్ట్రంలోని మొత్తం 54 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు డెమోక్రాటిక్ పార్టీ ఖాతాలో పడిపోతాయి. దీన్నిబట్టి స్పష్టం అయ్యేది ఏమంటే.. దేశవ్యాప్తంగా ఎక్కువ ఓట్లు వచ్చినా.. 270 ఎలక్టోరల్ కాలేజీ సీట్లు వచ్చేలా ఓట్లు దక్కితేనే అధ్యక్ష పీఠంపై కూర్చోగలరు. వీరు జస్ట్ మిస్ అధ్యక్షులు.. అమెరికా చరిత్రలో తొలి మహిళా అధ్యక్షురాలు అవుతారని భావించిన హిల్లరీ క్లింటన్.. త్రుటిలో ఓటమిపాలయ్యారు. ప్రజల ఓట్లు ఎక్కువగా పడినప్పటికీ (పాపులర్ ఓటు).. ఎలక్టోరల్ కాలేజీలో దెబ్బతినడమే దీనికి కారణం. 1824లో తొలిసారి జాన్ క్విన్సీ ఆడమ్స్ కు, 2000 సంవత్సరంలో ఆల్ గోర్, 2016లో హిల్లరీ వీరి జాబితాలో ఉన్నారు. 2000లో అల్ గోర్ కు జార్జ్ బుష్ కంటే 5లక్షల పైగా ఓట్లు అధికంగా వచ్చాయి. 2016లో ట్రంప్ కంటే హిల్లరీకి 30 లక్షల ఓట్లు ఎక్కువ పడ్డాయి. కానీ, ఎలక్టోరల్ కాలేజీకి అవసరమైనన్ని రాలేదు. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు.. తమ రాష్ట్రాల్లోని ఓటర్ల కోరికకు అనుగుణంగానే అధ్యక్ష ఎన్నికలో ఓటేయాలన్న రాజ్యాంగ నిబంధనేదీ లేదు. కాలిఫోర్నియాలో డెమోక్రాట్లకు దక్కిన 54 మంది ఎలక్టర్లంతా కమలాకే కచ్చితంగా ఓటు వేయాలని రూల్ లేదు.

## పొలిటికల్ ఎంట్రీ !

ఆయన తమ్ముడి కొడుకు అజిత్.. గత ఏడాది పార్టీని చీల్చి.. ఎన్సీపీ తనదేనని ప్రకటించుకున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చాలానే ఆశలు పెట్టుకుంది. ఇలాంటి సమయంలో హిందూత్వ భావాలు మెండుగా ఉన్న షిండే తొలుత బీజేపీ వైపే మొగ్గు చూపారు. అయితే, నేరుగా బీజేపీలోకి కాకుండా.. పరోక్షంగా అజిత్ వైపు కమల నాథులు నడిపిం చారు. తాజాగా తీర్థం పుచ్చుకున్న షిండే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని తెలుస్తోంది. కాగా.. అజిత్ పవార్‌తో షిండేకు ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీలో చేరానని అజిత్ చెప్పుకొచ్చారు. పార్టీలో షిండేకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

## కండిషన్ల ఉచితగ్యాస్

పొందు పరచాలి. ఇక ఆధార్ కార్డు నంబర్, రేషన్ కార్డు నంబర్ తో పాటు అడ్రస్ ప్రూవ్ కూడా ఇవ్వాలి. ఆ మీదట వారిలో అర్హులను వడపోత పోసి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారు అని అంటున్నారు. ఆధార్ కార్డు ఇవ్వడం వల్ల వారి ఆదాయాలు తెలుస్తాయని అంటున్నారు. అలాగే విద్యుత్ బిల్లులను కూడా చూస్తారని, దాని వల్ల వాడకం ఎక్కువగా ఉంటే వారు పేదల జాబితాలోకి రారు అని అంటున్నారు. ఈ రకంగా ముందు గ్యాస్ సిలిండర్ల విషయంలో దరకాస్తులు తీసుకుని పూర్తి వివరాలు తెల్ల రేషన్ కార్డు దారుల నుంచి సేకరించే పనిలో ప్రభుత్వం ఉంది. ఈ వివరాలు రేపటి రోజుల తెల్లకార్డు దారుల అర్హతను కూడా నిర్ణయిస్తాయని అంటున్నారు. అంటే ఉచిత పథకాలకు అయినా మరేదానికి అయినా ప్రమాణికంగా తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. దాంతో వాటిలో ఎన్నో అనర్హత కలిగినవి ఉన్నాయని గత వైసీపీ ప్రభుత్వం చాలా మందికి ఇచ్చేసిందని ఆరోపణలు ఉన్నాయి. దాంతో వాటిని వడపోత పోసి బాగా తగ్గించాలని చూస్తున్నారు. ఉదాహరణకు కోటీ ముప్పయి లక్షల తెల్ల రేషన్ కార్డులలో కనీసంగా యాభై వేల దాకా అనర్హుల జాబితాయే ఉంటుందని లెక్క వేస్తున్నారు. వాటిని తీసేస్తే ఎనభై వేల మంది మాత్రమే మిగులుతారు. అపుడు వారికే ఉచిత గ్యాస్ సిలిండర్ అయినా తల్లికి వందనం పథకం అయినా మరోటి అయినా ఇస్తారు అని అంటున్నారు. మొత్తానికి ఉచిత గ్యాస్ సిలిండర్ల దర్కాస్తు ప్రక్రియతోనే మొత్తం తెల్ల రేషన్ కార్డు దారుల డేటా అంతా వారి నుంచే సేకరించే పనిలో ప్రభుత్వం ఉందని అంటున్నారు. సో మూడు గ్యాస్ సిలిండర్లు కాదు కానీ తెల్ల కార్డులకే మంగళం పాడతాయా అన్న కొత్త చర్చకు తెర లేస్తోంది.

## మోడీ బహుకరించిన కిరీటం చోరీ

ఎదుర్కొన్న బంగ్లాదేశ్‌లో ఓ పక్క హిందువులకు పలు ఇబ్బందుకు కలిగిస్తున్నారని వార్తలొస్తున్నాయి. దీనిపై అక్కడున్న పలు హిందూ సంఘాలు ఇటీవల తీవ్ర ఆందోళనలు కూడా. ఇదే సమయంలో దుర్గామాత విగ్రహాలు నెలకొల్పుకోవడానికి డబ్బులు కట్టాలంటూ స్థానిక అసాంఘిక శక్తులనుంచి అల్టిమేటాలు జారీ అవుతున్నాయని అంటున్నారు. ఈ సమయంలో అనూహ్యంగా బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా 2021లో జేశోరేశ్వరి కాళీమాత ఆలయానికి ప్రధాని మోడీ బహుకరించిన కిరీటం చోరీకి గురైంది. అవును... బంగ్లాదేశ్ లోని కాళీమాత ఆలయానికి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహుకరించిన కిరీటం చోరీకి గురైంది. దీంతో... బాంగ్లాదేశ్ లో పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ సంఘటన చెబుతుందంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ఈ వ్యవహారంపై బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్ స్పందించింది. ఈ సందర్భంగా స్పందించిన బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్... 2021లో బంగ్లాదేశ్ లో పర్యటించిన సమయంలో జేశోరేశ్వరీ కాళీమాత ఆలయానికి ప్రధాని నరేంద్రమోడీ బహుకరించిన కిరీటం చోరీకి గురైందనే వార్తలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. ఈ విషయం తాము తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో... ఈ ఘటనపై సత్వరం విచారణ జరిపించి కిరీటం స్వాధీనం చేసుకోవాలని.. దొంగలను శిక్షించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు అక్కడున్న భారత దౌత్య కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. నిందితులను వెంటనే శిక్షించాలని కోరింది. అయితే.. ఈ విజ్ఞప్తిపై బంగ్లాదేశ్ నుంచి ఇంకా రియాక్షన్ రావాల్సి ఉంది! కాగా... బంగ్లాదేశ్ లోని సతీ?రా జిల్లా ఈశ్వరీపూర్ లోని ఈ జేశోరేశ్వరీ కాళీమాత ఆలయం 51 శక్తి పీఠాల్లో ఒకటి. ఈ క్రమంలో... ఆ దేశ పర్యటనలో భాగంగా... 2021లో మోడీ బంగారం పూత పూసిన వెండి కిరీటాన్ని సమర్పించారు. ఇప్పుడు ఆ కిరీటం చోరికి గురైంది. దీన్ని వెంటనే పట్టుకోవాలంటూ బంగ్లాకు భారత్ విజ్ఞప్తి చేసింది.

## అణు యుద్ధం అంచున ప్రపంచం

అణు విధానంలో కీలక మార్పులు చేసింది. డ్రోన్ దాడులు చేసినా అణు బాంబు ప్రయోగానికి వీలుగా దీనిని సవరించింది. 2023 అక్టోబరు 7.. సరిగ్గా ఏడాది కిందట ఇజ్రాయెల్ పైకి దాడులకు దిగింది హమాస్ ఉగ్ర సంస్థ.. అప్పటినుంచి యుద్ధం సాగుతోంది. అనేక పరిణామాల తర్వాత ఇది ఇప్పుడు ఇరాన్ కూ వ్యాపించింది. దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ ఇటీవల ఇజ్రాయెల్ పైకి 200 పైగా రాకెట్లను ప్రయోగించింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేయాలనే డిమాండ్లు ఇజ్రాయెల్ లో మొదలయ్యాయి. ఈ రెండు పరిణామాలను చూస్తుంటే ప్రపంచం అణు యుద్ధం అంచున ఉందని కచ్చితంగా తెలుస్తోంది. రెండు రోజుల కిందట ఇరాన్ అణు స్థావరాలపై దాడికి ఆదేశాలు ఇవ్వాలని ఇజ్రాయెల్ అధికార పార్టీ లికుడ్ నాయకుడు లికుద్ ఎమ్‌కే మోష్ సాద ప్రధాని బెంజమిన్ నెతన్యాహును కోరారు. ప్రధానికి ఏది మంచో అదే చేయాలని కోరారు. ప్రస్తుత యుద్ధ సమయాన్ని ప్రత్యేక చారిత్రక అవకాశంగానూ పేర్కొన్నారు. తాము ఊరుకున్నా.. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో కాకుండా అణు బాంబులను ప్రయోగించి ఉంటే తమ ప్రజల పరిస్థితి ఏమై ఉండేది ఆయన ప్రశ్నించడం గమనార్హం. అందుకని ఇరాన్ అణు స్థావరాలపై దాడులు సాధ్యమేనని.. దీనికి ఆదేశాలు ఇచ్చేముందు అమెరికాను ఓ మాట అడగాలని సాద కోరారు. ఇప్పటివరకు ఇరాన్ పై ఇజ్రాయెల్ నేరుగా ప్రతీకారం తీర్చుకోలేదు కానీ.. ఆ మేరకు ప్రతిజ్ఞ అయితే చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ అణు స్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందనే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ సైతం 'ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతిస్పందనగా.. దాని అణుస్థావరాలను ధ్వంసం చేయాలి' అని సూచించిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్ దూకూడు.. అమెరికాకు టెన్షన్.. ఇజ్రాయెల్ దూకుడు చూసి అమెరికాకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఇజ్రాయెల్ ను ఆపగలిగేది అమెరికానే అయినా.. దానికీ వణుకు వస్తోంది. దీంతో అమెరికా అధ్యక్షుడు బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు.

## బీజేపీలో జనసేన విలీనం

చరిష్మాటిక్ లీడర్. ఆయన అండ ఉంటే దక్షిణాదిన బీజేపీ గట్టిగా నిలదొక్కుకోవచ్చు. ఇక పవన్ ని బీజేపీలో చేర్చుకుని 2029 నాటికి ఏపీలో ఒంటరిగా పోటీ చేయడం ద్వారా అధికారం సొంతం చేసుకోవాలని బీజేపీ ప్లాన్ అని అంటున్నారు. బీజేపీ వంటి ఒక పటిష్టమైన జాతీయ పార్టీ అండ ఉంటే పవన్ వంటి లీడర్ ఏకంగా తుఫాను కాదు సునామీయే అవుతారు అని కూడా అంటున్నారు. ఏపీలో అయితే రాజకీయ శూన్యత ఉంది, టీడీపీ వైసీపీలను జనాలు చూసేశారు. అందువల్ల ఆ రాజకీయ శూన్యతను సొమ్ము చేసుకోవాలని బీజేపీ నిర్ణయించుకుంది అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక పవన్ సనాతన వాదం వెనక పెద్ద వ్యూహాలే ఉన్నాయని టీడీపీలో కూడా అంతతంతకు అనుమానాలు పెరిగిపోతున్నాయని అంటున్నారు. పవన్ బలమైన నాయకుడిగా రాజకీయంగా దీర్ఘకాలం కొనసాగాలీ అంటే బీజేపీలో జనసేనను విలీనం చేయడమే మంచి మార్గం అని కూడా అన్న వారు ఉన్నారు. ఇక పవన్ ముందే ఈ ప్రతిపాదనను బీజేపీ పెద్దలు ఉంచారు అని కూడా ప్రచారం అయితే సాగుతోంది. ఇక బీజేపీలో పవన్ చేరితే ఆయనకు జాతీయ బాధ్యతలు అప్పగించాలని కూడా ఆ పార్టీ నేతలు ఒక స్కీం రెడీ చేసి పెట్టారని అంటున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర బాధ్యతలు పవన్ కే ఇస్తారని అంటున్నారు. ఏపీలో బీజేపీ జనసేన కలసిపోయి ఒంటరిగా పోటీ చేస్తే మాత్రం ఆ ప్రభావం ఎలా ఉంటుంది అన్నది టీడీపీలో కూడా ఆఫ్ ది రికార్డుగా చర్చ సీరియస్ గానే జరుగుతోంది అని అంటున్నారు. బీజేపీకి రానున్న ఎన్నికల్లో దక్షిణాది చాలా ముఖ్యమని అంటున్నారు. ఈసారి తెలంగాణాలో పాగా వేయాలని గట్టి పట్టుదలగా ఉంది. దానితో పాటు ఏపీని కూడా దక్కించుకోవాలని చూస్తోంది అంటున్నారు. అలాగే 2026లో జరిగే తమిళనాడు ఎన్నికల్లో బలం పుంజుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఏది ఏమైనా పవన్ జనసేన బీజేపీలో విలీనం అన్న ప్రచారం లో నిజమెంత ఉంది అన్నది తెలియదు కానీ పుకార్లు మాత్రం ఎద్ద ఎత్తున షికార్లు చేస్తున్నాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో. ఏపీ రాజకీయం ఏ మలుపు తిరుగుతుందో. రేపటి రోజున ఏ సమీకరణలు మారుతాయో.

## లోకేష్ యాక్షన్ స్టార్ట్ అనేశారా?

మరో బుక్ తెస్తారో వారి ఇష్టమని అన్నారు. తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం రాజ్యాంగబద్ధంగా శిక్షించి తీరుతామని లోకేష్ అన్నారు. వైసీపీ నేతలు అయిదేళ్ళూ తప్పులు చేసి ఏపీని నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. తప్పులు చేసినా చూస్తూ వదిలేయాలా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులు మాత్రమే అయిందని ఈ తక్కువ టైం లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన చెప్పారు. తాము అభివృద్ధి చేస్తూంటే వైసీపీ అబద్ధాలు చెబుతోందని అన్నారు. ఇలా అబద్ధాలతో ఫేక్ న్యూస్ ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ఉంటే ఇచ్చిన 11 సీట్లు కూడా జనాలు వచ్చే ఎన్నికల్లో ఇవ్వరని ఆయన విమర్శించారు. 2014 నుండి 2019 మధ్యలో అయిదేళ్ళ కాలంలో తమ ప్రభుత్వం ఏపీకి 40కి పైగా పరిశ్రమలు తెచ్చిందని అలా ఎంతో మందికి ఉపాధి దక్కిందని అన్నారు. వైసీపీ అయిదేళ్ళలో తెచ్చిన పరిశ్రమలు ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టీసీఎస్ తామే తెచ్చారని చెప్పడం తప్పు అని అన్నారు. వైసీపీ తరిమేసిన పరిశ్రమలతో పాటు కొత్త పరిశ్రమలను కూడా తెస్తామని ఆయన చెప్పారు. రాయలసీమలో మాన్యుఫాక్చర్ యూనిట్స్, అలాగే మొబైల్ రంగం, ట్రాన్స్ పోర్ట్ ఫీల్డ్ ని డెవలప్ చేస్తామని ఉత్తరాంధ్రను సర్వీస్ సెక్టార్ గా మారుస్తామని ఆయన అన్నారు. అమరావతి ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. విజయవాడ వరదలకు సంబంధించి బాధితులు ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా సహాయం చేస్తామని అన్నారు. మొత్తం 650 కోట్ల రూపాయలతో వరద సాయం అందించామని చెప్పారు. జగన్ హాయిగా స్వేచ్ఛగా జిల్లాల పర్యటనలు చేయవచ్చు అని లోకేష్ చెప్పారు. రాజ్యాంగబద్ధంగా ఎవరైనా తిరిగే స్వేచ్ఛ ఉందని అలాగని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. పరదాలు కట్టుకుని సభలు పెడుతూ అయిదేళ్ళు తాడేపల్లికే కే పరిమితం అయిన జగన్ జిల్లాల టూర్లు చేస్తానంటే మంచిదే అని లోకేష్ ఎద్దేవా చేశారు. తనను చూసి వైసీపీ నేతలు ఇన్స్పైర్ అవుతున్నారని ఆయన అన్నారు. రెడ్ బుక్ అని తాము అంటే వారు కూడా బుక్ తెస్తామనడం బాగుందని అన్నారు. రోడ్ల నిర్మాణం కోసం ఏకంగా నాలుగు వేల కోట్లు ఖర్చు అవుతాయని వర్షాలు తగ్గాక పనులు మొదలవుతాయని ఆయన చెప్పారు. మొత్తానికి చూస్తే లోకేష్ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తోందని చెప్పారు.

## టీడీపీ కూటమికి మూడేళ్ళేనా ?

దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఒకేసారి ఎన్నికలు పెడతారు. ఇది రెండు దశలుగా నిర్వహిస్తారు అని అంటున్నారు. మొదటి దశలో మొత్తం 28 రాష్ట్రాలలో సగం రాష్ట్రాలు లోక్ సభతో కలిపి నిర్వహిస్తారని రెండవ దశలో మిగిలినవి కూడా కలుపుతారని అంటున్నారు ఇక దీనిని సంబంధించి చూస్తే కనుక దేశంలో 2026 కీలకమైనది అని అంటున్నారు. ఆ ఏడాది అరడజన్ పైగా రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నాయని వాటి తరువాత 2027లో మరి కొన్ని అంతకు ముందు ఎన్నికలు 2023, 2024 లో జరిగినవాటిని కూడా కలుపుకుంటే కచ్చితంగా తొలి దశలో 15 కి పైగా రాష్ట్రాలతో పాటు కేంద్రంలో ఎన్నికలు జరగవచ్చు అని అంటున్నారు. ఇక 2028లో జరగాల్సిన తెలంగాణా 2027 జరగాల్సిన కర్ణాటక, అలాగే కేరళ ఇవన్నీ కూడా ఇందులోకి వస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే 2027 అంటే ఏపీలోని టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి మూడేళ్ల కాలం మాత్రమే పూర్తి అవుతుంది. మరి ఈ మూడేళ్ళ తరువాత మళ్లీ ఎన్నికలు ఎదుర్కోవడం అంటే ఎవరికి లాభం ఎవరికి నష్టం అన్న చర్చ సాగుతోంది. ఓటమి పాలు అయిన దగ్గర నుంచి తమకు ప్రజలలో ఆదరణ ఉందని ఈవీఎంల వల్లనే కూటమి గెలిచింది అని చెబుతూ వస్తున్న వైసీపీ మూడేళ్ళ వ్యవధిలో వచ్చే ఎన్నికలను ఎదుర్కొని విజయం సాధించగలదా అన్నది కూడా చర్చకు వస్తోంది. అలాగే ఎన్నో హామీలు ఇచి అధికారం చేపట్టిన టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ మూడేళ్ళ తక్కువ వ్యవధిలో తమ పాలన మీద ప్రజలలో పాజిటివ్ రెస్పాన్స్ ని తెచ్చుకుని చెప్పిన వాటిలో చాలా వరకూ చేయగలదా అన్నది మరో చర్చ. అయితే కేంద్రంలో ఎన్నికలకు బీజేపీ సిద్ధపడుతోంది అంటే ఆ పార్టీ అన్నీ చూసుకునే అడుగులు వేస్తుంది. ఇక బీజేపీతో పొత్తులు ఉంటే ఒకలా లేకపోతే మరోలా ఏపీలోని రాజకీయం ఉండవచ్చు అని కూడా అంటున్నారు. ఏది ఏమైనా జమిలి ఎన్నికల ఫీవర్ అయితే ఏపీలో మొదలైంది అని అంటున్నారు. కూటమి పెద్దలు కూడా దానికి సంసిద్ధులుగానే ఉన్నారని అంటున్నారు. అందుకే వరసబెట్టి ఇచ్చిన హామీలను కూడా వేగంగా నెరవేర్చడానికి టీడీపీ కూటమి ప్రయత్నాలు మొదలెట్టిందటున్నారు. మొత్తం మీద చూస్తే జమిలి ఎన్నికల మీద చర్చ అయితే మొదలైంది అని అంటున్నారు.

## దొందూ దొందే !

తప్ప అపజయాన్ని భరించలేకపోతున్నారు. దానిని తమకు దూరంగా పెడుతున్నారు. నిజానికి చూస్తే కనుక 2014లో జగన్ ఓడిన తరువాత చాలా స్పోర్టివ్ గా స్పందించారు. ఫలితాల సరళి ఒక వైపు టీడీపీకి అనుకూలంగా ఉందని తెలిసిన నేపథ్యంలో ఆయన అన్న మాటలు ఇప్పటికీ యూట్యూబులో పదిలంగా ఉన్నాయి. టీడీపీని ఉద్దేశించి దెబ్బ కొట్టారు తిన్నాం, తట్టుకుంటాం, ఓటమిని ఎంత గట్టిగా తట్టుకున్నారు అన్నదే బలం అని అన్నారు. రేపటి రోజున మేమూ ఇంతకు ఇంతా దెబ్బ కొడతామని అన్నారు. అంటే 2019లో గెలుపు మాదే అని నిబ్బరంగా జగన్ ప్రకటించారు అన్న మాట. అదే విధంగా 2019లో జగన్ అధికారంలోకి వచ్చారు. అప్పట్లో ఈవీఎంల మీద చంద్రబాబు డౌట్లు పెడితే ఈవీఎంలతోనే కదా ఆయన 2014లో గెలిచింది అని కూడా మీడియా ముందు అన్నారు. గెలిస్తే ఒకలా ఓడితే మరోలాగానా అని ఆయన ఎద్దేవా చేశారు. సీన్ కట్ చేస్తే 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు అయింది. దాంతో జగన్ ఆ రోజు సాయంత్రం మీడియా ముందుకు వచ్చి విషణ్ణ వదనంతోనే మాట్లాడారు. ఎక్కడ ఏమి జరిగిందో తెలియదు అని తొలి డౌట్ ఒకటి పెట్టారు. ఇక పోను పోనూ అదే అంటున్నారు ఈవీఎంలదే తప్పు అన్నట్లుగా జగన్ మాట్లాడుతున్నారు. హర్యానా ఎన్నికల ఫలితాల తరువాత ఆయన స్వరం మరింతగా పెరిగింది. ఏపీ ఫలితాలే హర్యానాలోనూ వచ్చాయని ఆయన అన్నారు. ఈవీఎంలు ఉండకూడదు బ్యాలెట్ పేపరే మంచిదని కూడా ఆయన నినాదం అందుకున్నారు. ఇక చంద్రబాబు విషయానికి వస్తే 2014లో అదే ఈవీఎంలతో గెలిచి సంబరాలు చేసుకున్న ఆయన 2019 నాటికి 23 సీట్లకు పడిపోగానే ఈవీలలోదే తప్పు ఏదో గోల్ మాల్ జరిగింది అని ఆడిపోసుకున్నారు తాము గెలిచేవారమే అని అన్నారు. పసుపు కుంకుమ కింద అందరికీ అన్నీ పంచాం కదా మరి ఎందుకు గెలవలేదు అని అనుమానాలు సైతం వ్యక్తం చేశారు. ఇలా చూస్తే కనుక చంద్రబాబు జగన్ ఇద్దరూ ఈవీఎంల విషయంలో ఇపుడు ఒక్కటే స్వరంతో మాట్లాడు తున్నారు. పైగా అదే ఈవీఎంలతో వారు గెలిచి కూడా అపుడు ఏమీ మాట్లాడకుండా ఓడినపుడే డౌట్లు పెట్టడంతోనే జనాలలో చర్చగా సాగుతోంది. ఇక దేశంలోనూ అదే పరిస్థితి. కాంగ్రెస్ హర్యానాలో నాలుగు నెలల క్రితం ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకుంది. అపుడు ఈవీఎంలను ఏమీ అనలేదు, ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక మాత్రం ఏదో మాయాజాలం జరిగింది అని అంటోంది. రాజకీయ పార్టీలు అన్నీ కలసి ఇలా తడవకో మాట తమకు అనుకూలంగా ఉన్నపుడు ఒక మాట వ్యతిరేకంగా ఉన్నపుడు మరో మాట అనకుండా ఒక నిర్ణయానికి రావాలి. బ్యాలెట్ పేపరే కావాలని పార్లమెంట్ లో తీర్మానం చేయండి. అదే ఆదేశంగా చేసి ఈసీ ముందు పెట్టండి. లేదా ఈవీఎంల విషయంలో పూర్తిగా నమ్మండి. లేకపోతే ఓట్లేసిన జనాలకే కొత్త డౌట్లు వచ్చి ప్రజాస్వామ్యానికే ఇబ్బంది అవుతుంది అన్నది మేధావుల మాటగా ఉంది.

## కిరాక్ క్రేజ్

### ఏపీలో మద్యం షాపుల అప్లికేషన్ల మీదనే అంత ఆదాయం!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : మద్యం దుకాణాల అలాట్ మెంట్ వ్యవహారమేమో కానీ ఏపీ ప్రభుత్వానికి కాసుల వర్షం కురిసింది. షాపుల అలాట్‌మెంట్‌తో వచ్చే ఆదాయం తర్వాత.. వాటి దరఖాస్తుల మీదనే కిరాక్ ఆదాయం వచ్చి పడింది. గత ప్రభుత్వంలో మద్యం దుకాణాల్ని ప్రభుత్వమే నిర్వహించిన సంగతి తెలిసిందే. అందుకు భిన్నంగా చంద్రబాబు సర్కారు మాత్రం.. గతంలో మాదిరి మద్యందుకాణాలకు లాటరీ పద్దతిలో అలాట్ చేసే విధానాన్ని ఖరారు చేయటం తెలిసిందే. మద్యం దుకాణాలకు సంబంధించిన అప్లికేషన్లకు ఆఖరి గడువుగా శుక్రవారం సాయంత్రం 7 గంటలుగా నిర్ణయించారు. ఇందుకోసం భారీ స్పందన లభించింది. ఏపీలో మద్యం దుకాణాలకు రాష్ట్రం నుంచే కాదు తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా పలువురు అప్లికేషన్లు పెట్టుకోవటం మామూలే అయినా.. అమెరికాలోని ఎన్ఆర్ఐలు సైతం పెద్ద ఎత్తున ఆసక్తిని ప్రదర్శించటం హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు.. మద్యం దుకాణాలకు అప్లికేషన్లు పెట్టే విషయంలో కూటమి సర్కారుకు చెందిన ఎమ్మెల్యేలు.. ఎంపీలు పలువురు ఎంట్రీ ఇచ్చి.. దరఖాస్తులు పెద్దగా నమోదు కాకుండా అడ్డుకుంటున్నారన్న వార్తలు వచ్చాయి. దీంతో.. అలెర్టు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. పార్టీ నేతలకు అంతర్గతంగా హెచ్చరికలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. దరఖాస్తుల సమయంలో నేతల జోక్యంపై ఆయన అగ్రహం వ్యక్తం చేయటంతో కొందరు నేతలు వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. ఏపీ వ్యాప్తంగా మద్యం దుకాణాల కోసం గడువు ముగిసే సమయానికి దాదాపు 90వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లుగా చెబుతున్నారు. ఈ అప్లికేషన్ల మీద వచ్చిన సొమ్మే దగ్గర దగ్గర రూ.1800 కోట్లుగా తెలుస్తోంది. దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ శుక్రవారం రాత్రి 12 గంటల్లోపు అప్లికేషన్ల ఫీజు చెల్లించేందుకు అబార్కీ శాఖ అవకాశం ఇచ్చింది. దీంతో.. మరింత ఆదాయం సమకూరే వీలుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3396 మద్యం దుకానాలకు అప్లికేషన్లను స్వీకరించిన అధికారులు ఈ నెల 14న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు జరపనున్నారు. అక్టోబరు 15న షాపుల్ని లాటరీలో దక్కించుకన్న వారికిఅబార్కీ శాఖ షాపుల్ని అప్పగించనుంది. ఈ నెల 16 నుంచి కొత్త లిక్కర్ పాలసీ అమల్లోకి రానుంది. మొత్తంగా చూస్తే.. మద్యం దుకాణాల పుణ్యమా అని ప్రభుత్వానికి భారీ ఎత్తున ఆదాయం సమకూరేలా ఉందన్న మాట వినిపిస్తోంది. దరఖాస్తులు పెట్టే విషయంలో వ్యక్తమైన క్రేజ్ హాట్ టాపిక్‌గా మారింది.

## పోలవరం... కండిషన్ల శాపం!

ఉంటోంది. గత పదేళ్లుగా కేంద్రం పోలవరానికి ఇచ్చింది అచ్చంగా 15 వేల కోట్లు అనే చెప్పాల్సి ఉంది. ఈ రోజుకు పోలవరం ప్రాజెక్ట్ సరికొత్త అంచనాలు వేసుకుంటే కనుక 70 వేల కోట్లు పై దాటి ఉన్నా ఆశ్చర్యం లేదు. యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తేనే ఫలితం ఉంటుంది. వ్యయం కొండంత పెరగకుండా ఉంటుంది. అయితే కేంద్రం చేతులలో నుంచి ఈ ప్రాజెక్ట్ ని ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం తీసుకోవడం మొదట మంచిదే అనుకున్నా ఇపుడు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిధుల కోసం ప్రతీ సారీ కేంద్రం వైపే చూడాల్సి వస్తోంది. ఏపీ ప్రభుత్వం తన స్వీయ పర్యవేక్షణలో తొందరగా ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తుంది కానీ దానికి తగిన నిధులను ఎప్పటికప్పుడు ఇస్తేనే కదా పూర్తి అయ్యేది అన్న మాట ఉంది. పోలవరం విషయంలో ముందుగా ఏపీ ప్రభుత్వం ఖర్చు చేస్తే రీఅంబర్స్ మెంట్ కింద కేంద్రం ఆ సొమ్ములు తిరిగి ఇస్తుంది. అయితే ఈ ప్రాసెస్ కూడా సుదీర్ఘంగా సాగడం వల్ల పెట్టిన ఖర్చుకు వచ్చిన దానికి మధ్య బోలెడు గ్యాప్ తో మరింత వ్యయమే అవుతోంది. జాతీయ ప్రాజెక్ట్ మీద కేంద్రం బాధ్యత మరింత ఎక్కువగా తీసుకోవడమే కాదు ఎప్పటికపుడు నిధులను తానే విడుదల చేస్తూ అడ్వాన్స్ గా కూడా ఇస్తే ఏపీ ప్రభుత్వం సత్వరం పూర్తి చేస్తుంది కదా అన్నది కూడా ఉంది. ఇదిలా ఉంటే పోలవరం విషయంలో కేంద్రం పదేళ్ళ చరిత్రలో తొలిసారిగా తాజాగా అడ్వాన్స్ నిధులను విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,348 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయి. అయితే ఇందులో 75 శాతం ఖర్చు చేస్తేనే తరువాత నిధులు విడుదల చేస్తామని కేంద్రం కండిషన్ పెట్టింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ధృవీకరణ తప్పనిసరి అని అంటున్నారు. అంతే కాదు ఇచ్చిన సొమ్మని సంబంధిత పనులకే ఖర్చు చేయాలని మరో కండిషన్ పెట్టింది. ఒకవేళ పనులు ఆలస్యమైతే స్పష్టమైన కారణాలను గుర్తించాలని పేర్కొంది. పోలవరం పనులను పూర్తి చేసేందుకు కో ఆర్డినేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఇపుడు ఇస్తున్న నిధులను ఒప్పందంలో పేర్కొన్న మేరకే ఖర్చు చేయాలి. ఈ నిధులకు సంబంధించిన ఖాతాలను కాగ్ అధికారులకు అందుబాటులోకి ఉంచాలని కూడా స్పష్టం చేసింది. ఇక ఈ ప్రాజెక్టు విషయంలో ఏదైనా వృధా ఖర్చు పెడితే దానికి కేంద్ర ఖాతాలో వేయరాదు అని మరో కండిషన్ ఉంది. ఒక ప్రత్యేక ఖాతాను తెరచి దాని నుంచే పోలవరం నిధులను డ్రా చేసుకోవాల్సి ఉంది. చేసిన ప్రతీ పనికీ రశీదుకు ఇవ్వాలి, దానికి పోలవరం అధారిటీకి సమర్పించాలని కచ్చితమైన ఇంకో కండిషన్ పెట్టారు దీంతో ఇన్ని కండిషన్లు పెడుతూ ఇచినది చూస్తే గోరంత ఉందని ఇలా అయితే ఎప్పటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని అంటున్నారు. కేంద్రంలో ఎండీయే ప్రభుత్వం ఉంది, ఏపీలోనూ అదే ప్రభుత్వం ఉంది. మరి ఉదారంగా నిధులను విడుదల చేస్తూ ఒక కాల పరిమితిలో పోలవరం పూర్తి అయ్యేలా కేంద్రం వేగవంతమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది కదా అని అంటున్నారు. ఇలా పిసరంత ఇస్తూ బోలెడంత కండిషన్లు పెడితే ఏపీకి పోలవరం వరంగా ఎపుడు మారుతుంది అని అంతా అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## మార్పు మంచిదే..!

మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత పర్యటనతో ఉభయదేశాల మధ్యా ఇటీవలికాలంలో పెరిగిన దూరం ఇకపైన తగ్గవచ్చు. ఈ పర్యటన సందర్భంలో భారత ప్రధాన మీడియా ఓమారు గతాన్ని స్మరించుకోకుండా ఉండలేక పోతున్నది. ఇండియా అవుట్ నినాదంతో ఎన్నికల్లో గెలిచి, ఆ తరువాత భారత్ భద్రతకే సమస్యాత్మకమైన నిర్ణయాలు తీసుకొని, అనుచితంగా ప్రవర్తించిన ముయిజ్జుకు, ఇప్పుడు మన సాయం కావాల్సివచ్చిందా? అంటూ చాలా విమర్శలు వినబడుతున్నాయి. ఆయన ఆర్థికావసరాల మాట అటుంచితే, దశాబ్దాలుగా మనకు ఎంతో సన్నిహితంగా ఉంటూ, వ్యూహా త్మకంగా ఎంతో కీలకమైన మాల్దీవులను ఎవరి కారణంగానో దూరం చేసుకోవడమన్నది సరైనది కాదు. ఎన్నిపొరపొచ్చాలు వచ్చినా అనాదిగా మన పాలకులు చుట్టుపక్కల దేశాలతో అనుసరిస్తున్న విధానమే అది. మొన్న జూన్‌లో నరేంద్రమోదీ మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమానికి మొయిజ్జు వచ్చినప్పటికీ, అధ్యక్షహెూదాలో భారతదేశంలో తొలి అధికారిక పర్యటన ఇదే. బాధ్యతలు స్వీకరించిన తరువాత భారత్‌లో పర్యటించే సంప్రదాయాన్ని పక్కనబెట్టి ఆయన ఈ ఏడాది జనవరిలో తుర్కియే, చైనా వెళ్ళివచ్చారు. చైనాకు మరింత దగ్గరయ్యేందుకు ప్రయత్నించారు. రెండుదేశాలదీ రక్తసంబంధం అన్నంత స్థాయిలో వ్యాఖ్యలు చేశారు, భారీ పెట్టుబడులు పెట్టాలనీ, ఆర్థికంగా ఆదుకోవాలనీ, చైనానుంచి టూరిస్టులు కుప్పలుతెప్పలుగా రావాలని చాలా కోరికలు కోరారు. ఆ పర్యటన ద్వారా తాను భారత్‌ను ఖాతరు చేయడం లేదని చెప్పడం ఆయన ఉద్దేశం కావచ్చు. ఆయన అక్కడ ఉండగానే మాల్దీ వులకు చెందిన కొందరు మంత్రులు భారతప్రధానికి వ్యతి రేకంగా సామాజిక మాధ్య మాల్లో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

**రమేష్ నగర్ లో రూ. 2 వేల కోట్లు విలువ చేసే 200 కేజీల డ్రగ్స్.. వారంలో రెండోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.. వారం రోజుల్లో ఇప్పటివరకు సుమారు 7వేల కోట్ల విలువ చేసే కొకైన్ ను స్వాదీనం చేసుకున్నామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.**



**న్యూ ఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఢిల్లీలోని రమేష్ నగర్‌లో పోలీసులు పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుకున్నారు. గురువారం ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో 200 కిలోల కొకైన్‌ను పట్టుబడింది. దీని విలువ రూ. 2 వేల కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. వారం రోజుల్లో ఇప్పటివరకు సుమారు 7 వేల కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. రమేష్ నగర్‌లోని మూసి ఉన్న దుకాణం నుంచి కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 200 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి విలువ రూ.2,000 కోట్లకుపైగా ఉంటుందని తెలిపారు. ఈ డ్రగ్‌ను నమ్‌కీన్ ప్యాకెట్లలో ఉంచినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.ఢిల్లీ స్పెషల్ పోలీసులు జీపీఎస్ ద్వారా డ్రగ్స్ సరఫరాదారుని ట్రాక్ చేసి.. పశ్చిమ ఢిల్లీలోని రమేష్ నగర్‌లో ఓ వ్యక్తిని పట్టుకున్నారు. నిందితులు లండన్‌కు పరార్ అయినట్లు తెలిపారు. అక్కడ లభించిన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారం రోజుల్లో రూ. 7,500 కోట్ల విలువైన 762 కిలోల డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు. గత వారం ఢిల్లీలో 500 కిలోల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ ఢిల్లీలో దాడులు చేసి.. డ్రగ్స్‌తో సంబంధం ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసుల అరెస్టు చేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని విమానాశ్రయంలో జస్సీ అలియాస్ జితేంద్ర పాల్ సింగ్‌ను స్పెషల్ సెల్ పోలీసులు అరెస్టు చేశారు. అతను లండన్ పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. వీరికి దేశంలోని పలు నేరాలు, అక్రమ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న పాన్ ఇండియా నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నాయని పోలీసులు గుర్తించారు.

# చెడుపై ప్రజలు సాధించిన విజయమే ఎన్డీయే ప్రభుత్వం

### ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు : కింజరాపు అచ్చెన్నాయుడు

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక "దసరా పండుగ.."**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రజలను పట్టి పీడించిన వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు సాధించిన విజయమే "ఎన్డీయే ప్రభుత్వం" ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నాము. శక్తి, సంస్కృతి, ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని అమ్మ వారిని కోరుకుంటున్నాను.

ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరు కుంటున్నాను. కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యవ సాయ, సహకార, మార్కె టింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్ర మాబివృద్ధి. మత్స్య శాఖామాత్యులు

## విజయ దశమి శుభాకాంక్షలు తెలియ చేసిన
## జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్



**ఏలూరు, విశ్వంవాయిస్ న్యూస్:**
ఏలూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలియ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ప్రతి ఒక్కరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాం క్షించారు.

దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అనపర్తిలో రెండు రోజులు ముందుగానే
# "పల్లె పండుగ"
### అక్టోబర్ 14 నుండి 21 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్:**
అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు. బైక్ ర్యాలీగా వెళ్ళి సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం రామవరంలో 4,50,000/- లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు కొబ్బరి కాయలు కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల NDA నాయకులు, రామవరం గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మి దుర్గాదేవి అమ్మ వారిని దర్శించుకున్న
# అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి దంపతులు



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్:** పెదపూడి మండలం రామేశ్వరంలో శ్రీ లక్ష్మి దుర్గ అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ దుర్గాదేవి అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల NDA నాయకులు, భక్తులు, రామేశ్వరం గ్రామ NDA నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లీటర్ నీటిలో 3 లక్షల మైక్రో ప్లాస్టిక్ కణాలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:**
ప్లాస్టిక్ బాటిల్ నీటిలోకి మైక్రో ప్లాస్టిక్‌లు, బీపీఏ తదితర హానికర రసాయనాలు విడుదలవుతుంటాయి. ఒక లీటర్ వాటర్ బాటి ల్‌లో లక్ష నుంచి మూడు లక్షల వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉన్నట్లు తేలింది. ఇందులో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి అత్యంత ప్రమాదకరమైనవి. పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగ నిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని నివేదిక తెలిపింది. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబ కా యంతో పాటు మానవ అవయవాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయట.

# మంత్రి పార్థసారథిని సత్కరించిన ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:**
రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(రి. నెం.312/2024) రాష్ట్ర ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు, స్మాల్ పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని స్మాల్ దిన పత్రికలు, పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా మీడి యాతో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలే కాకుండా విలేకర్లకు ఇంకా ఏ విధంగా మేలు చేయాలనే విషయాలపై ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సం బంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.

**ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ ను కలసిన అసోసియేషన్ ప్రతినిధులు:**

అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రెటరేట్ లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్ మెంట్ సదు పాయం కల్పించాలని, తెలంగాణలో మాదిరిగా వార, పక్ష, మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు.

దీనిపై సాను కూలంగా స్పందించిన డైరెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుం టామన్నారు. మంత్రి పార్థసారథిని, డైరెక్టర్ హిమాంస శుక్లాను కలి సిన అసోసి యేషన్ ప్రతినిధి బృందంలో ఉపా ధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్, నందిగం కోటే శ్వరరావు, కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న
# కూటమి ప్రభుత్వానికి మంచి జరగాలి

### ప్రభుత్వ పెద్దలకు,తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మహిళా విభాగం నేతలు








**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:**
ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వ సారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు తదితరులకు, ఇతర మంత్రులకు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాష్ట్ర కాపు బలిజ సంక్షేమ సేన లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది ఆరిగ ఉమా మహేశ్వరి, నెల్లూరు జిల్లా కాపు బలిజ సంక్షేమ సేన మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శైలజా నాయుడు, కందుకూరు నియోజక వర్గ కాపు బలిజ సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలు చదలవాడ కామాక్షి నాయుడు తదితరులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రత్యేకంగా దసరా శుభా కాంక్షలు తెలిపారు.

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని, ప్రజలందరూ పండు గను సంతోషంగా జరుపుకోవాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ రోజు ఏ పని తలపెట్టినా విజయవంత మవు తుందన్నారు.

దుర్గాదేవి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని, ప్రతి ఇంటా ఆనందాలు నిండాలని, పాడి పంటలతో, పసిడి రాసులతో ఆయు రారోగ్యాలతో, అష్టై శ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గత 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి, వైభవంగా పూజలు నిర్వహించిన ప్రజలు దసరా పండుగ రోజున రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని కోరు కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు రాష్ట్రం కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, వారి ఆశయం నెరవేరాలని, ప్రజలందరికీ మంచి జరగాలని తెలిపారు. దేశ,విదేశాలలో ఉన్న తెలుగు ప్రజలు ఈ దసరా పండుగ వేడుకలను సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించు కోవాలని కాపు, బలిజ సంక్షేమ సేన మహిళా విభాగం నేతలు ఆకాంక్షించారు.



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించిన మంత్రి దుర్గేష్ మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.. త్యాగంలో,

## నారీ శక్తి విజయోత్సవం మహిళా లోకానికి గెలుపులాంటిదని అభివర్ణించిన
# రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణన స్వాతంత్రోద్యమ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి దగ్గర్నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వరకు మహిళామణులు తమ సేవలందిస్తున్నారన్న మంత్రి దుర్గేష్ మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని మంత్రి దుర్గేష్ సూచన నారీశక్తి విజయోత్సవం కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియగా, కార్యక్రమం ఏరకంగా ఉండాలని స్వరూప స్వభావాలను అందించిన నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి దుర్గేష్ గత ఐదేళ్లలో మహిళా హక్కులు హరించబడ్డాయని, బాలికలు అక్రమ రవాణాకు గురయ్యారని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించిన మంత్రి దుర్గేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని స్పష్టం చేసిన మంత్రి బేటీ బచావో బేటీ పడావో అన్నమాటను తూచా తప్పక పాటిస్తున్న ప్రధాని మోదీ కూడా దుర్గమ్మ భక్తులేనని వెల్లడించిన మంత్రి దుర్గేష్ నారీశక్తి విజయోత్సవం కార్యక్రమం నిర్వహించడం రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖకు లభించిన అదృష్టంగా భావిస్తున్నామని వెల్లడి అద్భుతంగా నారి శక్తి విజయోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్న పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారులకు,సిబ్బందికి అభినందనలు తెలియజేసిన మంత్రి కందుల దుర్గేష్

### ఐదేళ్ళుగా స్వర్ణాంధ్ర ఉచిత మొబైల్

## భోజన పంపిణీ సేవలు

**నేడు పుష్కర ఘాట్ వద్ద 5 వ వార్షికోత్సవ వేడుకలు**

**స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ ఫుడ్ సర్వీస్ 5 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఉదయం 11.30 గంటలకు పుష్కర ఘాట్ వద్ద నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. ఐదేళ్ళుగా నిర్విరామంగా జరుగుతున్న ఉచిత అన్నదాన మహాయజ్ఞానికి16,722 మంది వాలంటీర్లు 9,270 పని గంటలు వెచ్చించి సహకారం అందించారని తెలిపారు.రాజమహేంద్రవరం నగర చరిత్రలో తొలిసారిగా తమ సంస్థ ద్వారా పుష్కర ఘాట్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొబైల్ ద్వారా ఉచిత భోజన సదుపాయం నిరాటంకంగా 1,460 రోజులుగా జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ రివర్ సిటీ క్లబ్ ప్రెసిడెంట్ నాలం. నరసింహారావు, గంగరాజు పాల డైరీ అధినేత నిమ్మలపూడి గోవిందు, పలువురు నగర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. విజయదశమి పర్వదినం సందర్భంగా శనివారం పుష్కర్ ఘాట్ లో జరిగే అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని డాక్టర్ గుబ్బల రాంబాబు కోరారు.

## మాజీ ఎమ్మెల్యే వరుపులకు అస్వస్థత



**శంఖవరం,ల విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు వరుపుల సుబ్బారావు ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. 1955 లో జన్మించిన ఆయనకు ప్రస్తుతం 69 సంవత్సరాల వయస్సులో గుండెకు సంబంధించిన సమస్య ఎదురు అయ్యింది. దీంతో ఆయన గుండెకు వైద్యులు స్టంటును వేసి శస్త్ర చికిత్సను చేసి, వైద్యాన్ని అందిస్తూ ఉన్నారు. ఒకప్పుడు గుండె జబ్బుల బాధితులు చాలా అరుదుగా ఉండేవారు. కానీ ప్రస్తుత రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా అనేక మంది హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్ వంటి హృదయ సంబంధిత వ్యాధులతో తీవ్రంగా బాధపడు తున్నారు. ఈ క్రమంలోనే ఎందరో ప్రాణాలు సైతం వదిలేస్తున్నారు. గుండెకు తగిన మోతాదులో రక్తం సరఫరా అవ్వకుండా రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టినప్పుడు ఆయా సమస్యలు వస్తుంటాయి. అప్పుడు గుండెకు వైద్యులు స్టంట్ వేసి శస్త్ర చికిత్స చేస్తారు. దీంతో మూసుకు పోయిన రక్తనాళాలు తెరుచుకుని మళ్లీ యథావిధిగా రక్తం సరఫరా అవుతుంది. ఇదే మాదిరిగా ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకు సకాలంలో శస్త్ర చికిత్సను చేయడంతో ఆయనకు స్వస్థత చేకూరింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. దీంతో ఇదే ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలంలోని తన స్వగ్రామం లింగంపర్తిలోని తన నివాసంలో ఆయన విశ్రాంతి తీసుకుంటూ ఉన్నారు. ఈ 2024 ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి, ఇవే నాకు చివరి ఎన్నికలు అంటూ ఆ ఎన్నికల్లో తన విజయానికి తీవ్రమైన కృషి చేశారు. అయితే ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా రావడంతో ఎన్నికల వత్తిడి నుంచి కాసింత విశ్రాంతి, ప్రజా జీవనం నుంచి కొద్దిపాటి విరామం తీసుకుంటున్నారు. సరిగ్గా ఇదే తరుణంలో ఆయన హృద్రోగానికి గురయ్యారు. దానికి చికిత్స, అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో కనీసం నియోజక వర్గంలోని వరద బాధితులను కూడా ఆయన పరామర్శించ లేకపోయారు. ప్రస్తుతం ఈయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగు తున్నారు. ఆరోగ్యం, రాజకీయ పరిస్థితులు అనుకూలిస్తే మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 2027 సంవత్సరం నుంచి తిరిగి క్రియాశీలక రాజకీయాలు నెరపడానికి ఆయన మానసికంగా సంసిద్ధులు ఔతున్నట్టు తెలిసింది.

### రాజానగరం నియోజకవర్గంలో 17 కోట్లతో

## పల్లె పండుగ కార్యక్రమం పనులు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండల ఎంపిడివో కార్యాలయం నందు రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల ఎంపిడివో మరియు ఇతర అధికారులతో ఈ నెల 14 వ తారీకు నుండి చేపట్టబోయే పల్లె పండుగ కార్యక్రమం గురించి రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టబోయే పలు రకాల పనుల గురించి చర్చించి పలు రకాల సూచనలు తెలియ పరిచారు.గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజి లు, సిసి రోడ్లు, ఇంకా చాలా పనులు పెండింగ్ లో పెట్టిందని, స్మశానాలకు వెళ్ళే దారి ఇలా పలు రకాల పనులను గాలికి వదిలేసిందని,ఈ సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో అత్యవసర పనులను ప్రారంభించే విధంగా ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 17 కోట్ల రూపాయలతో ప్రతీ గ్రామంలో పనులను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. ఈ పల్లె పండుగ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు గ్రామాల్లో జరుగుతున్నా దగ్గరుండి పనులను పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నవరం రత్నగిరిపై ఆగిన "డయల్ యువర్ ఈవో"

**ఇక డయల్ యువర్ ఈవో కనుమరుగు కానుందా ?? ▸▸ చెదలు పట్టి చిరిగిన ఫిర్యాదు పుస్తకాలు**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణస్వామి వారి దేవస్థానంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను తెలుసు కోడానికి, ఫిర్యాదు చేయడానికి, ఆ సమస్యలను పరిష్కారానికి, భక్తుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించడాని ఉభయతారకంగా గత కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తున్న డయల్ యువర్ ఈఓ కార్యక్రమం కాస్తా కొన్ని నెలల క్రితం ఆగిపోయింది. ఈ సౌకర్యం కనుమరుగు అవ్వడంతో భక్తులు పడే ఇబ్బందులు, ఎదురయ్యే అసౌకర్యాలు, సమస్యలను నేరుగా దేవస్థానంలోకి వెళ్లి చెప్పాలే తప్ప భక్తులు న్న చోటు నుంచి ఫోన్ ద్వారా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. అన్నవరం దేవస్థానం సత్యగిరి, రత్నగిరి కొండలపై వివిధ విభాగ ప్రదేశాల్లో భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులు, అసౌకర్యాలు, సమస్యల పై ఫిర్యాదు చేయడం కొరకు ఫిర్యాదు పుస్తకాలను ఏర్పాటు చేసారు. కొండపై ఎదురవుతున్న ఇబ్బందులు, కష్టాలు, అసౌకర్యాలు, వివిధ సమస్యలను ఆ ఫిర్యాదు పుస్తకాల్లో భక్తులు నమోదు చేశారు. అయితే ఇప్పటికీ ఆ ఫిర్యాదు పుస్తకాలు చెదలు పట్టి చిరిగి ఉన్నాయే తప్ప, ఆ ఫిర్యాదులను పరిష్కరించలేక పోయింది అన్నవరం రత్నగిరి దేవస్థానం. భక్తులు నేరుగా సిబ్బందికి ఫిర్యాదు చేసిన కొన్ని సందర్భాల్లో భక్తులపై సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ దిక్కున్న చోట చెప్పుకోండి అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. మరి కొంతమంది భక్తులు గట్టిగా ప్రశ్నిస్తే వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో డయల్ యువర్ ఈఓ ఫోన్ కాల్ కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను ఇప్పటికీ పరిష్కరించక పోవడంతో, భక్తులు ఇచ్చిన సలహాలను, సూచనలను దేవస్థానం అధికారులు పెడచెవిన పెట్టడంతో దేవస్థానం అధికార్లపై భక్తులు తీవ్ర అసంతృప్తిని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారి కొండకు వచ్చే భక్తులకు సంపూర్ణ సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలం అవడంతో భక్తులు అష్ట కష్టాలు పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అన్నవరం సత్యనారాయణ స్వామి కొండకు వచ్చిన భక్తులను దృష్టిలో పెట్టుకుని వారికి ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలతో పాటు వారి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపే విధంగా దేవాదాయ శాఖ ఉన్నత అధికార యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికైనా భక్తులు యొక్క మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ధార్మిక పద్ధతిలో ఎప్పటిలాగే డయల్ యువర్ ఈఓ కార్యక్రమాన్ని కొనసాగించి, ఫిర్యాదు పుస్తకాల్లో భక్తులు రాసిన సమస్యలపై దృష్టి పెట్టి భక్తుల ఆవేదనను, మనోభావాలను అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా డయల్ యువర్ ఈవో ఫోన్ కాల్ కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

### బాస్కెట్ బాల్ అసోసియేషన్‌పై ఆరోపణలు

## అవాస్తవం

**లేనిపోని ఆరోపణలు బాస్కెట్ బాల్ క్రీడాకారులు పై ప్రభావం**

**అడిట్ అంతా సక్రమంగా వుంది కాబట్టే బాస్కెట్ బాల్ ఇండియా పెడరేషన్ గుర్తింపు ఇస్తుంది**




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** బాస్కెట్బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ పై ఇటీవల కొందరు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని రాష్ట్ర అధ్యక్షులు చంగల్ రాయ నాయుడు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తదితరులు ఖండించారు. శుక్రవారం ఉదయం కృత్తివేంటి రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జీఎంసి బాలయోగి జ్ఞాపకార్థం జరుగుతున్న 9వ సబ్ జూనియర్స్ పోటీల వేదికపై వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 మంది నకిలీ జనన ధ్రువ పత్రాలు అన్నది అవాస్తవమన్నారు. వారు ఆరోపించిన 2017లో జిల్లా జనరల్ సెక్రెటరీ పిఠాపురం చెందిన ఉపేంద్ర వున్నారు ఆయనే వాటిని వెరిఫికేషన్ చేయాలన్నారు. జనన ధ్రువ పత్రాలు అనేవి తల్లిదండ్రుల అఫీడవిట్ సమర్పిస్తేనే చెల్లు తాయని తెలుసుకోవాలని, ఇందులో అసోసియేషన్ కు ఎటువంటి సంబంధం లేదని తెలియజేసారు.2017-18 లో వచ్చిన అడ్వాన్స్ సొమ్ము సొంతానికి ఖర్చు పెట్టారని ఆరోపించారని, ఆడిట్ సక్రమంగా సమర్పించకపోయినా, ఇందులో ఎటువంటి పొరపాటు చేసి ఉంటే బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తమ అసోసియేన్ కు ప్రతి ఏటా గుర్తింపు ఇవ్వదని అది గమనించాలన్నారు.ప్రతి ఏటా మా బాస్కెట్ బాల్ అసోసియేషన్ యాక్టివిటీస్ ఆగలేదని అన్నారు.13 జిల్లాల్లోనూ యధావిధిగా అటల పోటీలు కొనసాగుతూ జాతి స్థాయిలో పోటీలకు క్రీడాకారులు వెళ్తున్నా రని, అ విషయం గమనించాలని అన్నారు. గుంటూరులో అలానే ఒకసారి నాగార్జున యూనివర్సిటీలో ఒకసారి గుర్తింపు లేని అసోసియేషన్ ద్వారా రెండుసార్లు పోటీలు నిర్వహించి జాతీయ స్థాయికి క్రీడాకారులను పంపలేకపోయారని ఆరోపించారు. గతంలో ఎన్నో కేసులు పెట్టాలని చూసారని, కోర్టుకు వెళ్లాలని చూసారని అవి చెల్లవని చెప్పడంతో ఏమీ చేయలేక పోయారని పేర్కొన్నారు.ఇటువంటి ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రావడం సహజమేనని అయితే ఇటువంటి వాటికి ఖండనలు ఇచ్చుకుంటూ పోతే క్రీడాకారుల పైన ప్రభావం పడుతున్న కారణంగా తాము ఖండన ఎప్పుడు ఇవ్వలేదన్నారు. గడచిన గత పదిహేళ్లుగా మొదటిసారిగా ఈ ఖండన ఇస్తున్నట్లు చెంగలరామ నాయుడు వివరించారు. అసోసియేషన్లపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా ఆ ప్రభావం క్రీడాకారులపై చూపుతున్న కారణంగా అవాస్తవాలు నమ్మవద్దని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చంగల్ రాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాస్కెట్బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ గన్నమని చక్రవర్తి మరియుజి.ఎస్.బోస్ వైస్ ప్రెసిడెంట్, జి.భుజనరావు, ఆర్.మురళి మోహన్.జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లా కృషి.. తీరిన సమస్య

**ఆధునిక కబేళాలో సమకూరిన జనరేటర్**

**త్వరలో సాకారం కానున్న షాదీ ఖానా : మహ్మద్ అబ్దుల్లా**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహ్మద్ అబ్దుల్ (అపిల్) చూపించిన చొరవతో కొన్ని సమస్యలకు పరిష్కారం లభించింది. ఆవ రోడ్డు నుంచి స్లాటర్ హౌస్ను ఎస్టీపీ ప్లాంట్ ప్రాంతంలోని తరలించి ఆధునిక కబేలా నిర్మించారు. కాగా అక్కడ నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తేవి. దీంతో అక్కడి నిర్వాహకులు, దుకాణ దారులు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అబ్దుల్ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున 'రూ. 5 లక్షలు విలువ చేసే ఒక జనరేటర్ను ఏర్పాటు చేశారు. ఎస్టీపీ ప్లాంట్ వద్ద ది రాజమండ్రి ముస్లిం మటన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాని జరిగిన అభిందన సభకు హాజరై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆ జనరేటర్ను అలాగే అక్కడే ఏర్పాటు చేసిన షెడ్ను ప్రారంభించినట్టు అబ్దుల్ తెలిపారు. అలాగే ఏ శుభ కార్యం చేసుకోవాలన్నా ఆర్థిక స్తోతమ లేక ఇబ్బందలు పడుతున్న కటిక కమ్యూనిటీ సంఘం వారికి ఒక షాధీ ఖానా నిర్మించాలంటూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస కు వినతి పత్రం అందచేసినట్టు తెలిపారు. రాజమండ్రి నగరంలో సుమారు 2000 లకు పైగానే ఈ కటిక కమ్యూనిటీ వారు ఉంటారని, ఈ షాధీ ఖానా కల సాకారం అయితే వారికి అన్ని విధాలా చాలా వెసులు బాటు ఉంటుందని అబ్దుల్లా తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే ముస్లింల సమస్యలు తొలగి పోతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రంజాన్ తోఫాను కూటమి ప్రభుత్వం ఈరంజాన్ మాసం నుంచి పునప్రారంభించేందుకు చర్యలు తీసుకోనుందన్నారు. ముస్లింలంతా తెలుగుదేశం పార్టీతో ఉంటారన్నారు. నగరంలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణకు, మసీదులు,షాధీ ఖానాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అబ్దుల్లా పేర్కొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు

## సీడ్ బాల్స్ అందజేత

**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌కి పలువురి అభినందన**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి 215ఏ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాసవియన్ ఆర్ రవి చంద్రన్ ఆదేశానుసారం ప్రకృతి పరిరక్షణలో భాగంగా ఒక కోటి సీడ్ బాల్స్ (విత్తన బంతులు) చేయాలని పిలుపు నివ్వడంతో వాసవి క్లబ్ ల ద్వారా 7,25,000 పైన సీడ్ బాల్స్ చేసారు. అందులో భాగంగా రాజమండ్రి ఫారెస్ట్ ఆఫీస్ లో సుమారు రెండు లక్షల యాభైవేల సీడ్ బాల్స్ ను ఫారెస్ట్ ఆఫీసర్స్ కు ఇంటర్నేష నల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్, జిల్లా ఇంచార్జి ఐఈసీ ఆఫీసర్ వాసవియన్ మానేపల్లి ఆర్ఆర్ రమేష్,గవర్నర్ ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఫారెస్ట్ ఆఫీసర్స్ మాట్లాడుతూ ఇది ఖర్చుతో కూడిన చాలా మంచి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమమని వాసవి క్లబ్స్‌ను నాయకులను అభినందించారు. రవి చంద్రన్ మాట్లాడుతూ ఒక కోటి సీడ్ బాల్స్ చేసినందుకు ఎలైట్ వరల్డ్ రికార్డు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కు వచ్చిందన్నారు. జిల్లా ఇంచార్జి ఐఈసీ ఆఫీసర్ వాసవియన్ మానేపల్లి రమేష్ ని,గవర్నర్ ప్రవీణ్ కుమార్‌ని, వారి టీమ్‌ని అభినందించారు. మానేపల్లి ఆర్ఆర్ రమేష్ మాట్లాడుతూ ఇది జిల్లా లోని అన్ని క్లబ్ ల ప్రెసిడెంట్‌లు వారి సభ్యులు, ఎన్నో స్కూల్స్ నుంచి విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగమైనందుకు ధన్యవాదాలు తెలిపారు, రవిచంద్రన్ కు, ఇంటర్నేషనల్ చైర్మన్ సీడ్ బాల్స్ వాసవియన్ పి. సుదర్శన్ కు ధన్యవాదములు తెలిపారు.జిల్లా గవర్నర్ ప్రవీణ్ కుమార్ వారి టీమ్‌ను అభినందించారు. గవర్నర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమం జిల్లా నుండి తను గవర్నర్‌గా ఉన్నప్పుడు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.జిల్లాలో ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ సి ఆఫీసర్స్ శిఖాకొల్లి కరుణకుమార్, బోడా సాయి సూర్య ప్రకాష్, పిడిజి బాలనాగు కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా ఆఫీసర్స్ గ్రంధి సురేష్, కేశవరపు ప్రశాంత్, రాయవరపు నాగలక్ష్మి, వి210ఏ జిల్లా గవర్నర్ సుభాష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్లకు, కంచి పీఠాధిపతులు ఆశీర్వచనం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో కంచి పీఠాధిపతులు శరన్నవరాత్రుల నవమి సందర్భంగా వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉన్నతి పదవులు చేపట్టాలని ఆశీర్వాదాలు అందించినారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మెట్ల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం రూరల్ మండలం, ఈదరపల్లి గ్రామం, పవర్ స్ట్రీట్‌లో శ్రీదేవి శరన్నవరాత్రుల అమ్మవారి అన్నప్రసాదం కార్యక్రమానికి హాజరై అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని అన్నప్రసాదం స్వీకరించి, కమిటీ సభ్యులను అభినందించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ జంగా అబ్బయి వెంకన్న, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, నియోజకవర్గం టి.యన్.టి.యు.సి. అధ్యక్షులు వలవల శివరావు, ది. అమలాపురం ఛాంబర్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, చింతపల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహించాలి

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భేతాళ స్వామి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తపేట డిఎస్పి గోవిందరావు అన్నారు. అంబాజీపేటలో ఈనెల 16న జరిగే భేతాళస్వామి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. 13 వాహనాలు వద్ద వాలంటీర్లను నియమించుకోవాలని ట్రాఫిక్కుకు అంతరాయం కలగకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు జరుపుకోవాలని పి.గన్నవరం సిఐ ఆర్ భీమరాజు ఉత్సవ కమిటీకి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బాణసంచా కాల్పులతో పోటాపోటీ తల ప్రదర్శనలు తగవన్నారు. అన్నదాన సేవా కార్యక్రమాల్లో మీయొక్క బల ప్రదర్శనలు ప్రదర్శించుకోవాలన్నారు. స్వామి తీర్థ మహోత్సవాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీదే అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ కె.చిరంజీవి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి రామారావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బొంతు పెదబాబు, శీలం అర్జునరావు, దొమ్మేటి సత్య మోహన్, డి.సాయికష్ణ, డి.పరమేశ్వరరావు, మట్టపర్తి రాము, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ బాలికా దినోత్సవం

## బాలికలను బ్రతకనిద్దాం చడవనిద్దాం..

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ బాలి కా దినోత్సవం యుక్త వయస్సులోని బాలికలు వారి విలువ, బలం సామర్థ్యాన్ని గుర్తించడానికి అదనపు అవకాశాలను సృష్టించడానికి అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రోత్సహిస్తుందని. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎం ఝాన్సీరాణి పేర్కొన్నారు. శుక్రవారం కోనసీమ జిల్లా మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీరాణి అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మండల విద్యాధికారిణి ఎస్ దుర్గాదేవి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అధికారిణిలు, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ జి.శ్రీను ఐసిడిఎస్ సూప ర్వైజర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఝాన్సీరాణి అంత ర్జాతీయ బాలిక దినోత్సవం యొక్క ప్రత్యేకతను గురించి మాట్లాడుతూ బాలికలు ఏ విషయంలోనూ భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేయాలని, బాలికలు లక్ష్యా



న్ని నిర్దేశించుకుని ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు వెళ్లాలని బాలికలకు దిశానిర్దేశం చేశారు. బాలికలను బ్రతకనిద్దాం.. చదవనిద్దాం ఎదగనిద్దాం అంటూ బాలికలు విశిష్టతను గూర్చి విశదీకరించారు అనంతరం జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ వారి బాలికల అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎంఈఓ ఎస్ దుర్గాదేవి మాట్లాడుతూ బాలికలు చక్కగా చదువుకోవాలని, బాలికలంటే లక్ష్మీ స్వరూపం అని వ్యాఖ్యానించారు. జి.శ్రీను బాల్య వివాహాలు వాటి వల్ల జరిగే అనర్థాలను గు రించి ప్రస్తావించారు. సిడిపిఓ వెంకటేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే చంపివేయడం పారవేయడం వంటి అమానుష చర్యలు జరగకుండా అందరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించా లన్నారు సూపరిండెంట్ వెంకటరమణి మాట్లాడుతూ ప్రతీ ఆడపిల్ల బాగా చదువుకోవాలని, చదువే 'శ్రీరామ రక్ష' అని వ్యాఖ్యానించారు. బాల్య వివాహాలు, హింస పక్షపాతం వంటి సంఘటనలు మూలంగా యువతులు ఎదుర్కొనే లింగ వివక్షత సమస్యలను అంతం చేయడానికి ఐక్యరాజ్యసమితి బాలికల దినోత్సవం ప్రకటించిందన్నారు ప్రతి అమ్మాయి యొక్క అద్భుతమైన సా మర్థ్యాన్ని గుర్తించడానికి శక్తివంతం చేయడానికి అంకితం చేయబడిన ఒక ముఖ్యమైన సందర్భమన్నా రు మహిళా విద్యార్థులకు వారి నాయకత్వం, సృజ నాత్మకత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయ పడేందుకు అనేక రకాల ప్రేరణాత్మక ఆలోచనలను రేకెత్తించే చర్చలు ఈ సందర్భంగా జరిగాయన్నారు, కళాత్మక స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల ద్వారా లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను గూర్చి ప్రతి అమ్మాయికి అవకాశాలు పూర్తి సామర్థ్యాన్ని సాధించేలా ప్రోత్సహించబడే సహాయక వాతావరణాన్ని ఈ సభ కల్పించిందన్నారు.

## యుటిఎఫ్ కార్యాలయంలో పట్టభద్ర ఓట్ల నమోదు కేంద్రం

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గానికి 2025 ఫిబ్రవరి గానీ, మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ కోరారు. గుంటూరు, బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఓటర్ల నమోదు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుంచి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఫోరమ్‌గా ఏర్పడి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం, ప్రజాతంత్ర హక్కుల పరిరక్షణకు అత్యంత నిజాయితీతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గుంటూరు-కృష్ణా గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్ల నమోదుకు ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటించిందని, నవంబర్ 6వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారాగానీ, ఆఫ్‌లైన్ ద్వారాగానీ నమోదు చేసుకోవాలని అన్నారు. 2021 అక్టోబర్ 31లోపు డిగ్రీ గానీ డిప్లొమా పూర్తి చేసిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదు ప్రక్రియలో ఫారం 18కు ఆధార్ కార్డు, డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణ పత్రం, ఫోటో తప్పనిసరిగా జతచేసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. సమాచారం కోసం గుంటూరు, కృష్ణా ఉమ్మడి జిల్లాల యూటిఎఫ్ కార్యాలయం లో అప్లికేషన్లు, ఆన్లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్స్ ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని



కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆది లక్ష్మి, ఎం.కళాధర్, నాయకులు జి.వెంకటేశ్వర్లు, ఎమ్‌డి.గయాసుద్దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆది నారాయణ, యు.రాజశేఖర్‌రావు, జి.వెంకటేశ్వరరావు, టి.ఆంజనేయులు, ఎ. శ్రీనివాసరావు, కె.కేదార్‌నాథ్, కె. ప్రేమ్ కుమార్, ఎం.కోటిరెడ్డి, కె.ప్రభూ జీ పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం



**ఏలూరు సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం వారు వరల్డ్ మెంటల్ హెల్త్ డేను స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.శర్మిష్ట తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ వారు ఒక థీమ్ ప్రకటిస్తారని చెప్పారు. ఈ ఏడాది పని ప్రదేశాల్లో మానసిక ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా చేయడానికి ఇది మంచి సమయమన్నారు. రోజు వారి పని సమయాల్లో విరామం, విశ్రాంతి అవసరమని, మంచి ఆహారం క్రమం తప్పకుండా ఇవ్వడం, వ్యాయామం చేయడం అవసరమని వివరించారు. మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యల వల్ల చిన్న వయసులోనే బిపి, షుగర్, గుండెపోటు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. మన దేశ జనాభాలో 15 శాతం జనాభా మానసిక వ్యాధులతో బాధపడుతున్నారని వివరించారు. ప్రతి ఏడుగురు విద్యార్థుల్లో ఒకరికి తేలిక పాటి నుంచి తీవ్రమైన మానసిక రుగ్మతలు ఉన్నాయని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా 60 శాతం జనాభా ఉద్యోగులుగా ఉన్నారని, వీరిలో ఎక్కువ మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఒత్తిడి, ఆందోళన, మానసిక కుంగుబాటు వంటి వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి ఏడాది సుమారు ఏడు లక్షల మందికి పైగా అత్యహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉద్యోగులతో పాటు ప్రజలకు కూడా మానసిక ఆరోగ్యంపైన అవగాహన కల్పించాలన్నారు. మానసిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందడానికి యోగా మెడిటేషన్ శారీరక వ్యాయామం చేస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మానసిక వ్యాధుల చికిత్స, కౌన్సెలింగ్ కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని తెలిపారు. మానసిక సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ఫోన్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కోసం 14,416 నెంబర్‌కి కాల్ చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎంపి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్రకృష్ణ, డిహెచ్ఎంపి సైకాలజిస్ట్ శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ తిరుపతి స్వామి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకి వంట నూనెలు అమ్మాలి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రమంతటా వంట నూనెలు ఈ కింది ధరలకు అందజేయాలని రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు శుక్రవారం కిరాణా షాపుల్లో బోర్డులు ఉంచారు. ప్రభుత్వం నిర్ణయించిన దానికి విక్రయించాలని తెలిపారు . పామాయిల్ లీటర్ ఒక్కంటికి 110 రూపాయలు. కార్డు కి మూడు లీటర్ల వరకు ఇవ్వవచ్చునిని తెలిపారు. సన్ ఫ్లవర్ ఆయిల్ ఒక్క ఇంటికి 124 రూపాయలు. ఒక లీటర్ ఇవ్వాలని అన్నారు. బ్యానర్ను ప్రతి కిరాణా, నూనె దుకాణం వద్ద కట్టి ఈధరలకు అందజేయాలి. ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది రేపు ఉదయమే ఫీల్డ్ లో ఉండి వంట నూనెల విషయంలో ఈ ధరలు అమలు చేయించాలి. అదేవిధంగా టాస్క్ ఫోర్స్ లో ఉన్న జిల్లా అధికారులు కూడా ఈ రేటు అమలయ్యేలాగా చూడాలని తెలిపా. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య నిర్ణయము.వాళ్ల అందరూ కూడా అలసత్వం లేకుండా ఇది అమలు చేయాలని తెలిపారు.

## లే అవుట్ పూడికతో రోడ్లు ఛిద్రం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** అధిక లోడుతో గ్రావెల్ లారీలు రవాణా జరుతుండటంతో రోడ్లుకు గుంతలు ఏర్పడి ఛిద్రం అవుతున్నాయి. మండలపరిధి పొడగట్లపల్లి శివారు లక్ష్మీపాలెం చేరువలో పంటపొలాలు పూడ్చి లేఅవుట్ వేస్తున్నారు. లారీల్లో భారీ లోడుతో గ్రావెల్ రవాణా వల్ల గ్రామ ప్రధాన రహదారికి గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షాలు కారణంగా రోడ్డుపై గుంతల్లో నీరు ప్రవహిస్తుండటంతో గ్రామ ప్రజలు ప్రయాణం చేయడానికి వణికిపోతున్నారు. లే అవుట్ నిర్వాహకులు రోడ్డు పై పెద్ద పెద్ద రాళ్ళు పరచటం మూలంగా వాహన చోదకులు ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు, విద్యార్థులు,కార్మికులు, కర్షకులు నిత్యం ఆ రహదారి వెంబడి వెళ్లాల్సి ఉంది. రోడ్డుపై వెళ్లాలంటే అరచేతిలో ప్రాణం పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. లారీల అధిక లోడుతో వెళుతున్న లారీలతో మంచి నీరు సరఫరా చేసే పైపులైన్లు పగిలి త్రాగునీటి సమస్య ఏర్పడుతోంది. అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడా పోటీల్లో విజేతలకు అభినందన

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో విజేతలకు పలువురు అభినందనలు తెలిపారు. కోడూరులో ఈనెల 4,5 తేదీల్లో జరిగిన యు-19 స్కూల్ గేమ్స్ పోటీలలో అంబాజీపేట శ్రీనివాస ట్కెక్వాండో క్లబ్ విజేత ఎబి.చైతన్య సిల్వర్ మెడల్, 6, 7, 8 తేదీల్లో తిరుపతిలో నిర్వహించిన యు-4, యు-17 స్కూల్ గేమ్స్ పోటీల్లో నందంపూడికి చెందిన ఎం.మౌనిక సిల్వర్ మెడల్ సాధించా రని కోచ్ పి.త్రిమూర్తులు తెలిపారు. విజేతలను ఎస్ఐ కె.చిరంజీవి, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్ఎం సాయిరాం, విద్యాకమిటీ వైస్ ఛైర్మన్ బండారు అమ్మాజీ, పిఇటిలు ఆదిలక్ష్మి, సూర్యకుమారి, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు అభినందించారు.

## సమకాలీన రాజకీయ పరిణామాలపై 21న సభ

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** సమకాలీన రాజకీయ అంశాలపై అక్టోబర్ 21న సాయంత్రం 4 గంటలకు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఈ మేరకు కరపత్రాన్ని బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరై ప్రసంగిస్తారన్నారు. ఇటీవల సాధారణ ఎన్నికల్లో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పూర్తి



మెజారిటీ లేకపోయినా తన నియంతృత్వ విధానాల నుండి మాత్రం వెనక్కు తగ్గడం లేదన్నారు. రాష్ట్రాల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని హరించే విధానాలు అవలంబిస్తుందని, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా మన దేశంలో పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గకపోగా పెరుగుతున్నాయని చెప్పారు. మరోవైపు ఉపాధి లేక ఆర్థిక మాంద్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. క్రిమినల్ చట్టాల్లో మార్పులు తెచ్చి, ప్రతిపక్షాలు, ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించే చర్యలకు నాంది పలికిందని తెలిపారు. దేశంలో అనేక చోట్ల దళితులు, మహిళలు, చిన్నారులుపై అత్యాచారాలు, అకత్యాలు జరుగుతూనే వున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ఇసుక సమస్య తీవ్రంగా వుందని, ఎన్నికల ముందు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా సున్నితమైన అంశాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ ప్రజాసమస్యలను చర్చకు రాకుండా చేస్తూన్నారని విమర్శించారు.

## అమలాపురం కిరాణా అసోసియేషన్ సంఘం సభ్యులు అత్యవసర భేటీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిరాణా వర్తక సంఘం సభ్యులు శుక్రవారం అత్యవసర భేటీ నిర్వహించారు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయిల్ రెట్లు తగ్గించాలనే ప్రతిపాదన వల్ల తాము నష్టపోతామంటున్న సభ్యులు. కిరాణా సంఘం భవన్‌లో వర్తకులు సమావేశమై ఆయిల్ ప్యాకెట్‌కు పది రూపాయిల నష్టం వాటిల్లుతుందని ఆందోళన, ఇప్పటికే ఆన్‌లైన్ వ్యాపారాలు పెరిగిపోయి ఉన్న వ్యాపారాలను ఎలా నడపాలి ఎలా కాపాడుకోవాలి అనుకుంటున్న ఈ సమయంలో, వచ్చే ఆదాయం తక్కువై పోయి వర్కర్స్ జీత బత్యాలు అద్దెలు పన్నులు విద్యుత్ బిల్లులు అత్యధిక వ్యయబారంతో ఎన్నో ఇబ్బం దుల నడుమ వ్యాపారాలు కొనసాగిస్తున్న వ్యాపారుల మీద మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టుగా మా వ్యాపారుల పరిస్థితి ఉంది ఎన్నో రకాలుగా సతమతమవుతున్న సమయంలో నష్టానికి వ్యాపారం చేయమనడం ప్రభుత్వానికి ఎంత వరకు బాహ్యమని గగ్గోలు పెడుతున్నారు, ప్రకృతి వైపరిత్యాలకు కిరాణా వ్యాపార స్తులు అప్పుడప్పుడు బలవతూనే ఉన్నారు అయినా ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టపోయిన సామాన్య ప్రజలకు తమ వొంతు సాయం అందిస్తూనే ఉంటున్నారు

అయినా ప్రభుత్వం మ్యాను ఫాక్చర్ చేసే కంపెనీ నుండి చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్స్‌కి రేటు తక్కువకి ఇప్పించి వారి ద్వారా రిటైల్ వర్తకులకు ఆయిల్ సరఫరా చేయించి వినియోగదారునికి తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండాలే తప్ప చిన్న చిన్న వ్యాపారస్తులను నష్టానికి మీరు వ్యాపారం చేయండి అనడం సరి అయిన నిర్ణయం కాదు అని వాపోతున్నారు. ఈ విషయాలు అన్నీ ప్రభుత్వం తమను ద్రుష్టిలో పెట్టుకొని పౌర సరఫరాలశాఖ మంత్రి, కిరాణా వ్యాపారస్తులను ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

# ఏపీకి తుఫాను ముప్పు..

## మూడు రోజులు భారీ వర్షాలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఏపీని వర్షాలు వణికిస్తున్నాయి. వరుస తుపానుల ప్రభావంతో ఇటీవల వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయంకాగా.. నదులు, వాంగులువంకలు పొంగిపొర్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, వరదల కారణంగా పలువురు మృత్యువాత పడ్డారు. పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టాల నుంచి తేరుకోకముందే మరోసారి ఏపీలో భారీ వర్షాలు కురవబోతున్నాయి. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రెండు, మూడు రోజుల్లో వాయుగుండంగా బలపడుతుందని పేర్కొంది. దీని ప్రభావం తో తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# ఏపీలో రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ప్రస్తుతం మార్కెట్ లో నిత్యావసర ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో నేటి (అక్టోబర్ 11) నుంచి నెల ఆఖరు వరకు పామోలిన్ లీటరు (850 గ్రాములు) రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు (910 గ్రాములు) రూ.124 చొప్పున విక్రయించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డుపై 3 లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్‌ఫ్లవర్ ఆయిల్ చొప్పున నిర్ణయించిన ధరలపై అందించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో వంటనూనెల సరఫరాదారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వర్తక సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలోనే ధరల నియంత్రణపై వారితో చర్చించారు. ఇండోనేసియా, మలేసియా, ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజి ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు మంత్రికి వివరించారు.

# పీ.డీ.ఎస్.యు.50 వసంతాల పోస్టర్స్ ఆవిష్కరణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ స్థానిక ఆనంద నిలయం హాస్టల్లో పి.డి.ఎస్.యు 50 వసంతాల సభలు పోస్టర్స్ ఆవిష్కరణ నిర్వహించారు. కాకినాడ స్థానిక ఆనంద నిలయం హైస్కూల్ హాస్టల్‌లో వార్డెన్ వి.లోవరాజు, మాజీ పిడిఎస్యు నాయకులు కోనసీమ జిల్లా ఎస్సీ, ఎస్టీ. టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగబత్తుల శ్రీనివాస్, యుటిఎఫ్ రామచంద్రపురం టౌన్ అధ్యక్షులు వీరేంద్ర ఆవిష్కరించారు . పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 అక్టోబర్ లో ఏర్పడిన పి డి ఎస్ యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను పిడిఎస్‌యు నిర్వహించింది. ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు బౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వరహాలు, రంగవల్లి, నీలం రామచంద్ర రెడ్డి, చేరాలు చాంద్ పాషా, కోలా శంకర్, శ్రీపాద శ్రీహరి వంటి నేతలను రాజ్యం, మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి. ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించినా విద్యార్థులు మరింత ఉత్తేజంతో పని చేసారు. ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ, నక్సల్ బరి మరియు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ, పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్యమాల వైపు అడుగులు వేసారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతు బద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానం లేని చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలను సిలబస్‌గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బి సిద్ధు, ఈశ్వర్, కిషోర్, యశ్వంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ ఓటర్లు కొత్తగా నమోదు చేసుకోవాలి

## - ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగింది. 2025 మార్చి నెలలో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజక వర్గాలకు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవడానికి అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఓటు హక్కు నమోదుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. కాబట్టి కాకినాడ జిల్లా తన ప్రత్తిపాడు నియోజక వర్గంలో అర్హత ఉండి కూడా ఇప్పటి వరకూ గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకోని వారందరూ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా గురువారం ఆమె మీడియాకు ఓ తాజా ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 6 వరకు ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. పాత ఓటరు లిస్టును పరిగణనలోకి తీసుకోరు. అందువల్ల కొత్తగా ఓటు హక్కుకు అర్హులైన వారితో పాటు గతంలో ఓటు హక్కును కలిగి ఉన్నవారు కూడా మరలా కొత్తగా ఓటు హక్కును పొందాల్సి ఉందని ఎమ్మెల్యే సత్యప్రభ వెల్లడించారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నిలకు ఫారమ్ 18లో, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫారమ్ 19లో ఓటు హక్కును పొందాల్సి ఉంది. ఏదైనా డిగ్రీ విద్యను పూర్తి చేసి వారంతా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఓటరు నమోదకు గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రొవిజినల్ లేదా అటెస్టెడ్ జిరాక్స్ కాఫీ తప్పనిసరి. వీటితో పాటు ఫొటో ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డు లేదా నివాస ధృవీకరణను సమర్పించాల్సి ఉంది. శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు లేక పోయినా అర్హత కలిగి ఉంటే ఈ ఎన్నికలలో ఓటరుగా నమోదు కావచ్చని సూచించారు. ఆన్‌లైన్లో పంపిన దరఖాస్తులకు విచా రణకు ఇంటికి అధికారులు వచ్చినప్పుడు సంబంధిత ధృవపత్రాలు ఇవ్వాలి. ఆన్‌లైన్ ద్వారా లేదా స్థానిక తహశీల్దారు కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలి అన్నారు. ఓటర్ల నమోదుకు మండల తాహసిల్దార్లు, సచివాలయాల వీఆర్వోలు పూర్తి సమాచారాన్ని నేరుగా తెలుసు కోవాలని, ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలోని టీచర్లు, గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆ ప్రకటనలో పిలుపును ఇచ్చారు.

### పట్టభద్రులకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి

# పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

## - డివిజన్ ఇన్చార్జ సమావేశంలో వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల నిమిత్తం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శుక్రవారం జగన్నాధపురం తన క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలా పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలో పోటీచేసే కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో నెగ్గించేందుకు కూటమి శ్రేణులు కృషి చేయాలని, కూటమి శ్రేణులు ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు కార్యక్రమాని బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఎస్ కే రహీమ్, ఒమ్మి బాలాజీ, పంతాది రాజు, తదితరులు పాల్గొన్నారు.

### కూనవరం నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన ఎల్.లతశ్రీ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరంలో బదిలీలో భాగంగా ఈరోజు కూనవరం సబ్ ఇన్స్పెక్టర్ గా ఎల్. లత శ్రీ బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో దుశ్చేర్తి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహించేవారు. 11.10.2024 (శుక్రవారం) రోజున కూనవరం సబ్ ఇన్స్పెక్టర్ గా లత శ్రీ కూనవరంలో విధులలో చేరారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం రాకుండా కాపాడుతానని తెలిపారు.

# శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం లోని ఈరోజు శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం జరిగినది. అమ్మవారి ఆలయం నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రతి ఏటా శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం జరుపుతున్నామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

# ఆ వంతెనపై ప్రయాణం.. ప్రమాదకరం..!



**భీమడోలు, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలూరు కాలువపై కురెళ్ల గూడెం గ్రామపంచాయతీని కలుపుతూ ఏర్పాటు చేసిన వంతెనపై ప్రయాణం ప్రమాద భరితంగా మారింది. దీని పక్కగానే ఆధునీకరించిన జాతీయ రహదారి ఉండటం, దీనికి అదనంగా ఇటీవల కాలంలో కొల్లేరు ప్రాంతంలో ఆక్వా రంగం విస్తరించడంతో సుమారు 20 నుంచి 30 టన్నుల లోడులతో చేపల మేత లారీలు, ఆక్వా ఉత్పత్తులు నిరంతరంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఈ వంతెనపై ప్రయాణం మరింత ప్రమాద భరితంగా మారింది. సుమారు పది టన్నులు లేదా ఆపై కొద్దిపాటి లోడులతో ప్రయాణానికి మాత్రమే ప్రత్యేకించిన వంతెన మీదుగా సామర్థ్యానికి మించి లోడులతో వాహనాలు ప్రయాణించటంతో వంతెన శిథిలావస్థకు చేరింది. నిర్మాణం జరిగిన 35 సంవత్సరాల లోగానే వంతెన కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇదే జరిగితే కురెళ్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రెండు ఆవాస ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇటీవల కాలంలో చేపల చెరువులకు విద్యుత్ కనెక్షన్‌లను ఇచ్చేందుకు సిమెంటు స్తంభాల లోడుతో వస్తున్న లారీ, వంతెన మీదుగా ప్రయాణించేందుకు ప్రయత్నం చేస్తున్న క్రమంలో అదుపు తప్పింది. వంతెనకు జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ ఏర్పాటుచేసిన రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, రోడ్డు పాడైన కారణంగా లారీకి చెందిన ముందు భాగం కాలువలోకి, వెనుక భాగం జాతీయ రహదారి మీదకు అడ్డంగా తిరిగిన కారణంగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో జారిన విద్యుత్ స్తంభాలు జాతీయ రహదారిపై ప్రయాణం చేసేందుకు బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతంలో పడ్డాయి. ఆ సమయంలో ప్రయాణికులు లేని కారణంగా పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో స్పందించిన స్థానికులు పొక్లెయిన్ సహాయంతో లారీని రోడ్డు మీదకు యధాస్థితికి చేర్చే ప్రయత్నాలు చేశారు. ప్రతి నెలా ఈ తరహా సంఘటనలు నాలుగు నుంచి ఐదు వరకు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణ సమయంలోనే అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేసే క్రమంలో నియమ నిబంధనలను పాటించని కారణంగా వంతెన మలుపు ప్రమాద భరితంగా మారిందని వారు చెబుతున్నారు. ఏలూరు కాలువపై కురెళ్లగూడెం, పాతూరు గ్రామాల వద్ద ఆ గ్రామపంచాయతీలను కలుపుతూ వంతెన లేనందు వల్ల ప్రజలు పడవలపై ప్రయాణం చేసేవారు. 1985వ సంవత్సరం ప్రాంతంలో కాలువ ద్వారా నౌకాయానానికి అనువుగా ఉండే విధంగా ఆ ప్రాంతాల్లో ఎత్తుగా వంతెనలను నిర్మించారు. వాటికి అనుసంధానంగా ఒకవైపు జాతీయ రహదారి, మరొకవైపు ఆయా గ్రామాలను కలుపుతూ అనుసంధాన రోడ్లను ఏర్పాటు చేశారు. ఇదే క్రమంలో ఎత్తుగా ఉండే వంతెన ప్రవేశ మార్గం వద్ద వాహనాలు వెళ్లేందుకు మలుపులను ఏర్పాటు చేయకపోవడం వల్ల వాహనాలు ఎత్తు ఎక్కేందుకు వేగంగా రావడంతో పాటు వెంటనే మలుపు తిరిగి వంతెనపై ప్రవేశించేందుకు చేసే ప్రయత్నాలు ఇబ్బందికరంగా మారాయి. తరచుగా ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం సైతం కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా బాధ్యులు సంబంధిత సమస్యపై దృష్టి పెట్టి, ఎక్కువ లోడులతో వాహనాలు ప్రయాణించేందుకు రెండు లైన్ల వంతెన నిర్మాణాన్ని చేపట్టడంతో పాటు, వంతెనపై చేరేందుకు ఏర్పాటు చేయాల్సిన అనుసంధాన రోడ్లను సైతం వాటికి అనుగుణంగా నూతనంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్‌టిపి నీటిని తొలగించడానికి త్వరలో పైపులైను పనులు



**నూజివీడు టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో ప్రారంభం నుండి పెండింగ్ లో ఉన్న ఎస్‌టిపి నీటిని తొలగించడానికి పైపులైను పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ విషయమై ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ నిర్దేశకులు ఆచార్య ఎస్.అమరేంద్ర కుమార్ క్యాంపస్ నుండి ఎస్‌టిపి నీటిని తొలగించడానికి పైప్‌లైన్ నిర్మాణం కోసం నూజివీడు మునిసిపాలిటీతో ఎంఒయు శుక్రవారం సంతకం చేశారు. దీనికి సంబంధించిన పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇది జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోండి



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ ప్రపంచ మానసిక విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక తంగేళ్లమూడిలోని మిషనరీ ఆఫ్ ఛారిటీ వారు నిర్వహిస్తున్న హెూమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూమ్‌లో ఉన్న వారికి అందిస్తున్న సదుపాయాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, ఆహార సదుపాయాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి ప్రభుత్వ పథకాలు పొందటంలో కాని, వారికి ఏమైనా ఆస్తులు ఉన్న వాటిని పొందడంలో ఎదురయ్యే న్యాయ సమస్యలపై ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు, సంస్థ యాజమాన్యం పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ప్రక్షాళనకు చర్యలు



**దెందులూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గత ఐదేళ్లలో వైసిపి దుర్మార్గపు పాలనలో సామాన్య ప్రజలపై జరిగిన ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, దాడులకు కొందరు పోలీస్ సిబ్బంది సైతం అండగా నిలిచి సామాన్య ప్రజల్లో పోలీస్ శాఖపై ఉండే నమ్మకాన్ని నాశనం చేశారని దెందులూరు ఎంఎల్ఏ చింతమనేని ప్రభాకర్ అన్నారు. అందువల్లే ప్రజల్లో పోలీస్ శాఖపై ఉండే భరోసాను తిరిగి కల్పించేలా టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ శాఖను సైతం పూర్తిగా ప్రక్షాళన చేస్తూ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్‌పి(అడ్మిన్)గా ఇటీవల భాద్యతలు చేపట్టిన నక్కా సూర్యచంద్ర రావు ఎంఎల్ఏ చింతమనేనిని ఆయన క్యాంపు మర్యాదపూర్వకంగా కలిసి పూల మెక్కను అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో వారి అనుభవాన్ని ఉపయోగించి మెరుగైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పన సుధ, నంబూరి నాగరాజు, పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, పర్వతనేని రామకృష్ణ, (సీతంపేట), జమలయ్య పాల్గొన్నారు.

# వడ్డేశ్వరం మున్సిపల్ కార్మికులకు దసరా సరుకులు అందజేత



**తాడేపల్లి రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన మున్సిపల్ కార్మికులకు టిడిపి సీనియర్ నేత కాట్రగడ్డ మధుసూదనరావు 12 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. దసరా పండుగను పురస్కరించుకొని శుక్రవారం 20 మంది కార్మికులకు గ్రామ టిడిపి కార్యాలయంలో సరుకు అందించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు మాట్లాడుతూ గ్రామంలో మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న 20 మందికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విజయ దశమి సందర్భంగా నిత్యావసర సరుకులను అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ నాగూర్ వలి, కంచర్ల కోటేశ్వరరావు, జోరుగా దాసు, షేక్ అబ్దుల్ గఫూర్, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

తూ.గో. జిల్లా వార్తలు E.G. DIST NEWS
శనివారం/12//అక్టోబర్/2024
www.viswamvoice.com
విశ్వం వాయిస్


### అమ్మవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే

# భవాని భక్తులు తగిన జాగ్రత్తలు పాటించవలెను

**- జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరు కుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు.

**యాత్ర సమయంలో తప్పక పాటించవలసిన జాగ్రత్తలు:**

హైవేలపై ప్రయాణించేటప్పుడు తగిన ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డుకు ఎడమ ప్రక్కగా నడవవలెను. వేగంగా ప్రయాణించే వాహనాలతో జాగ్రత్తగా ఉండవలెను. సర్వీస్ రోడ్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. విశ్రాంతి తీసుకొనుటకు గాను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ ఆగ కూడదు, నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే విశ్రాంతి తీసుకోవాలన్నారు. యాత్ర సమయంలో అవసరమైన మందులు మరియు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచుకోవాలి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి రాజమహేంద్రవరం మీదుగా దేవి నవరాత్రుల సందర్భంగా విజయవాడకు అమ్మవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భవాని మాల ధరించిన భక్తులు మరియు ఇతర భక్తులు రోడ్ యాక్సిడెంట్స్ జరుగుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకొనవలెనని సూచించారు.



ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారు భక్తుల భద్రత దృష్ట్యా త్రాగునీరు, విశ్రాంతి తీసుకొనుటకు షెల్టర్లు, అత్యవసర సమయంలో రోడ్ సేఫ్టీ మొబైల్స్ మరియు హైవే మొబైల్స్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవడం జరిగింద ని జిల్లా ఎస్పీ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారి త్రాగునీరు మరియు అత్యవసర షెల్టర్స్ ఏర్పాట్ల వివరములు.

1) ఏ.డి.బి రోడ్ కలవచర్ల జంక్షన్

2) గామన్ బ్రిడ్జ్ ఎంట్రన్స్ పాయింట్( జీరో పాయింట్)

3) కొవ్వూరు టోల్గేట్

4) దేవరపల్లి డైమండ్ జంక్షన్

5) అనంతపల్లి టోల్గేట్ వద్ద భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు మరియు విశ్రాంతి తీసుకొనుటకు షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు గమనించాలని అన్నారు.

# ఆంధ్రకేసరి విగ్రహం పెట్టాలి

**ఏకేసి కాలేజీ పూర్వ విద్యార్థుల వినతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మేమంతా ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు పేరిట నెలకొల్పిన ఆంధ్రకేసరి సెంటినరీ(ఏకేసి) జూనియర్ కళాశాలలో చదువుకున్నాం. ప్రకాశం నగర్ బిల్డింగ్ సొసైటీకి చెందిన భూములలో రెండెకరాలు ఆంధ్రకేసరి విద్యాసంస్థల కోసం మాజీ ఎంపీ దాట్ల బలరామరాజు కేటాయించారు. దాంతో ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన గోదావరి గట్టు పూర్వపు చంద్రిక థియేటర్ దగ్గర గల ఏకేసి జూనియర్ కాలేజీని ప్రస్తుతం ఉన్న స్థలంలోకి మార్చారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలోకి రావడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. జనసంచారం తక్కువగా ఉండడం, ఊరి చివర కావడం వంటి కారణాలున్నాయి. 1991 ప్రాంతంలో ఈ రోడ్డుని జవహర్లాల్ నెహ్రూ రోడ్డుగా మున్సిపాల్టీ మార్చింది. ఒక దేశ నాయకుడు, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరుతో ఉన్న రోడ్డులో ఒక నిఖార్సైన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పేరుతో కాలేజీ ఉండడం గొప్పగా ఊహించుకున్నాం. దాతల సహకారంతో జూనియర్ కాలేజీకి భవనాలు నిర్మించడమే కాకుండా పక్కనే డిగ్రీ కాలేజీ కూడా పెట్టారు. తర్వాత కాలంలో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఖరీదైన అపార్ట్మెంట్లు, విల్లాలు, కళ్యాణ మండపాలు,ఇలా ఎన్నో వచ్చాయి. ఇటీవల కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు, ఆ సెంటర్ లో బ్యూటిఫికేషన్ పేరిట కప్పు లోంచి నీళ్లు వచ్చేటట్లు డిజైన్ చేసి హంగులు సమకూర్చారు. అలాగే కాలేజీ పక్కన పార్కుని అభివృద్ధి చేసి, హ్యాపీ స్ట్రీట్ గా కూడా అభివృద్ధి చేసారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టడం తెల్సిందే. ఈ నేపథ్యంలోనే పార్కులో ఎన్టీఆర్ విగ్రహం పెట్టి, ఎన్టీఆర్ పార్కుగా నామకరణం చేయించాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. నిజానికి ప్రకాశం నగర్ సొసైటీకి చెందిన స్థలం అది. అక్కడ ప్రకాశం విగ్రహం ఉండడమే శ్రేయస్కరం. ఆయన పేరుతోనే పార్కుకి నామకరణం చేసి, ప్రకాశం



విగ్రహాన్ని పెట్టి తీర్చి దిద్దాలని కోరుతున్నాం. ఇంకా వీలయితే కప్పు ఉన్న స్థలంలో ప్రకాశం విగ్రహాన్ని పెట్టి, పార్కుని ప్రకాశం పేరుతో వ్యవహరించాలి. దీనివలన ఒక త్యాగ పురుషుడైన గొప్ప నాయకుడుని నిత్యం స్మరించుకోడానికి, వర్తమాన భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపడానికి వీలవుతుందని మా భావన. ఆరోజుల్లో అత్యధిక ఫీజు తీసుకునే బారిస్టర్ గా పేరుగాంచి, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, తన సర్వస్వాన్ని ప్రజలకు అంకితం చేసిన గొప్ప నాయకుడు ప్రకాశం రాజమండ్రి మున్సిపల్ చైర్మన్ గా, ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఆంధ్ర రాష్ట్రానికి తొలి సీఎం గా పనిచేసి, చివరి దశలో తినడానికి తిండి కూడా లేని దీనస్థితి గడిపిన నిస్వార్థ నాయకుడు ప్రకాశంని మరువరాదు. అందుకే ఆదిశగా చర్యలు తీసుకోవాలని, ఇందులో రాజకీయాలకు తావు ఇచ్చేలా చూడరాదని మా పూర్వపు విద్యార్థి టి బాపిరాజు అభ్యర్థించారు.

# డీ ఎస్సి పోటీ పరీక్షలు కోసం వసతితో కూడిన శిక్షణ

**- నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానం - కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ లకి చెందిన డిస్సికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వసతి తో కూడిన శిక్షణ అందజేసేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీస్ నుంచీ దరఖాస్తులను ఆహ్వానిస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 5050 ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్సియల్ విధానంలో డీఎస్సీ, శిక్షణ ఇచ్చుటకు నిర్ణయంచడం జరిగిన నేపథ్యంలో ఈ మేరకు ఆసక్తి కలిగిన నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎస్సీ ఎస్టీ శిక్షణ సంస్థల యందు సాంఘిక ,గిరిజన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్ లలో నందు నిర్వహించబడు తుందని పేర్కొన్నారు.



దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చిన అనుభవం, గతంలో నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్మెంట్లో శిక్షణ ఇచ్చిన అభ్యర్థులలోకనీసం 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని, ఇతర నియమ నిబంధనలు కోసం https://tender.apeprocurement.gov.in ను సందర్శించాలని తెలియ చేశారు. శిక్షణ సంస్థలు నిర్ణీత ఫారంను 7-10-2024 నుండి డౌన్లోడ్ చేసుకునేందుకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకోవడానికి అక్టోబరు 21వ తేదీ చివరి తేదీ అని ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా నిరాశ్రయుల దినోత్సవం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం కంబాల చెరువు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో గల పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో ఘనంగా జరిగింది. స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అల్పాహారం, నూతన దుస్తులు, కాస్మొటిక్స్‌ను నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు అందించారు. నగరపాలక సంస్థ విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఎంవిఆర్.మూర్తి, పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందించారు. నగరపాలక సంస్థ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరాశ్రయుల కేంద్రం నిర్వహిస్తున్నట్లు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో నిరాశ్రయ కేంద్రం సిబ్బందితోపాటు సుమారు 200 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. రాంబాబు మాట్లాడుతూ నిరాశ్రయ కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 200 మంది నిరాశ్రయులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్‌రావు జిల్లా అధ్యక్షులు బల్లా శ్రీనివాసరావు మహ్మద్ ఖాన్, నిరాశ్రయుల కేంద్రం మేనేజర్ ఎద్దు హరికృష్ణ, దివ్య పాల్గొన్నారు.

### ప్రపంచ తెలుగు సాహిత్య - కళ జాతరకు

## ఆత్మీయ అతిథిగా డా.రాయవరపు సత్యభామ

**సాదర ఆహ్వానం పంపిన నిర్వాహకులు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐ.ఎస్.ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో అక్టోబర్ 19,20 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం లో బుద్ధాల కన్వెన్షన్ హాలులో 24 గంటల పాటు వరల్డ్ తెలుగు కల్చరల్ ఫెస్ట్ (ప్రపంచ తెలుగు సాహిత్య- కళ జాతర) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో ఆత్మీయ అతిథిగా పాల్గొనాలని రాయవరపు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.రాయవరపు సత్యభామకు ఆహ్వానం అందింది. ఈమేరకు శ్రీశ్రీ కళావేదిక తరుపున నిర్వాహకులు ప్రేమ పూర్వక ఆహ్వానం పలుకుతూ వర్తమానం పంపించారు. కవులు, రచయితలు,కళాకారుల ప్రోత్సాహం కోసం ప్రపంచ తెలుగు కవి సమ్మేళనం-సాహిత్య సదస్సులు -రంగస్థల కళాప్రదర్శనలు పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా ప్రపంచ సాహిత్య మరియు కళారంగ చరిత్రలో ఈ కార్యక్రమం నిరవధికంగా నిర్వహించి పలు వరల్డ్ రికార్డ్లను కైవసం చేసుకోనుంది. ఈ బృహత్తర ప్రపంచ తెలుగు సాహితీ- కళా జాతరలో మీరు భాగస్వాములు కాగలరని డా సత్యభామను కోరుతూ సాదర స్వాగతం పలికారు.

### కోరుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో

## 7.98 కోట్లు ఆదాయం - శ్రీనివాస బాలాజీ

**- 399 దరఖాస్తులు**

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 11 షాపులకు గాను 7.98 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి సమకూర్చనట్లు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస్ బాలాజీ తెలిపారు.




శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ కోరుకొండ, సీతానగరం గోకవరం పరిధిలోని 11 బ్రాందీ షాపులకు శుక్రవారం నాటికి 399 దరఖాస్తులు వచ్చా యన్నారు. ప్రభుత్వానికి కూడా ఆదాయం భారీగా సమకూరింద న్నారు.

## భక్తులకు ఉచితంగా మొక్కల పంపిణీ

**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన దుర్గమ్మ తల్లి ని దర్శించుకున్న భక్తులకు టీవీసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలురకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. టివిసి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తాడాల విష్ణు చక్రవర్తి సమకూర్చిన మొక్కలు తన కుటుంబ సభ్యులు విజయవాడ వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. ఉసిరి, జమ్మి వంటి వివిధ రకాల వేల మెక్కలను ఉచితంగా పంపిణీ చేసిన టివిసి ట్రస్ట్ చక్రవర్తి కుటుంబ సభ్యులను ఆలయ ఇఓ, భానుచందర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభినందించారు.

### అమ్మవారి ఆశీస్సులతో

## అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రులు మహోత్సవాల్లో భాగంగా నేడు రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామంలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రులు మహోత్సవములు భాగంగా ముత్యాలమ్మ తల్లి అమ్మవారి కుంకుమ పూజ కార్యక్రమం వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అమ్మవారిని దర్శించుకొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యవంతంగా అష్టైశ్వర్య భోగభాగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షాలతో నిరంతరంగా జగన్మాత కృపా కటాక్షాలు, అనుగ్రహం పొందాలని, ప్రజలు అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### భగీరథ విశిష్ట సేవ పురస్కార అవార్డుగ్రహీత

# తనకాలను సత్కరించిన బత్తుల

**- శ్రీరంగపట్నాన్ని వరదరహిత గ్రామంగా తీర్చిదిద్దాలి - నీరుకొండ**

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మెట్ట ప్రాంతమైన శ్రీరంగపట్నం కోటికేశవరం బుల్లెద్దుపాలెం నల్లగొండ కోటి తదితర గ్రామాలను తారకరామ ఆవ ద్వారా సస్యశ్యామలం చేయడానికి విశేషంగా కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావుకు భగీరథ విశిష్ట సేవ పురస్కారాన్ని అందజేయడం చాలా సముచితమని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం శ్రీరంగపట్నం తనకాల స్వగృహానికి బత్తుల విచ్చేసి తనకాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతానికి తారకరామా ఎత్తిపోతల ఆవ పథకం ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందించడానికి కృషి చేసిన తనకాలను ఘనంగా సత్కరిస్తూ, భగీరథ విశిష్ట సేవ పురస్కారణ అందజేసిన సంస్థను ఆయన అభినందించారు. రాజానగరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి విశిష్ట సేవ పురస్కారాన్ని అందుకున్నందుకు గాను తనకాల నాగేశ్వరావు ఘనంగా సత్కరిస్తూ అభినందించారు. అదేవిధంగా శ్రీరంగపట్నం వరద రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎన్డీఏ ఆధ్వర్యంలో అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, ఈ విషయాన్ని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్తాన న్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జనసేన తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాఘవాపురంలో మహిషాసురమర్దిని అమ్మవారికి బత్తుల ప్రత్యేక పూజలు

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని రాఘవాపురం గ్రామంలో శరన్నవరాత్రులలో భాగంగా 8వ రోజు మహిషాసుర మర్దిని అమ్మగా భక్తులకు దర్శనం ఇవ్వగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రాఘవాపురంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాఘవాపురంలో భవానీల కుంకుమార్చన, పడిపూజ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. బత్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో వేదమంత్రోత్సవంతో స్వాగతం పలుకుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండడంతో పాటు అందరూ అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండేలా అమ్మవారి చల్లటి దీవెనలు అందజేయాలన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బత్తులను ఘనంగా సత్కరించారు. అనంతరం పలు గ్రామాల్లో కొలువైన దుర్గామాత ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం సర్పంచ్ ముంద్రు గాంధీ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి పరమార్థం- జక్కంపూడి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి యొక్క పరమార్థమని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం కోరుకొండలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని జక్కంపూడి రాజా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ పూర్వం రాక్షసులు దేవతలను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టే వారిని దుష్ట రాక్షసులను హతమార్చి, భక్తులను పరిరక్షించడానికి అమ్మవారి కంకణం కట్టుకొని చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి యొక్క పరమార్థమని రాజా అన్నారు. మహిషాసుర మర్దినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జక్కంపూడి రాజాను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నీరుకొండ బాబ్జి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భర్త, బిడ్డల మరణాన్ని జీర్ణించుకోలేక తల్లి ఆత్మహత్య



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్:** భర్త, ఇద్దరు కుమారులు కాలువలోపడి మరణించడంతో మనస్థాపం చెందిన తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో జరిగింది. గత రెండు రోజుల క్రితం ఇద్దరు కుమారులు, తండ్రి కాలువలోపడి మృతి చెందారు. వారి మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన తల్లి కూడా ఆత్మహత్య చేసుకుంది.

## భవాని భక్తుడుని ఢీకొన్న లారీ

**ఉంగుటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ కనకదుర్గమ్మ గుడికి కాలి నడకన వెళ్తున్న భవాని భక్తుడుని కోళ్ల లారీ ఢీకొంది. ఉంగుటూరు మండలం కైకరం వద్ద గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. కోనసీమ జిల్లా రాజవోలుకి చెందిన కాసుపు మణికంఠ విజయవాడకు బయలుదేరారు. చేబ్రోలు నుంచి భీమడోలు వైపు వెళ్తున్న కోళ్ల లారీ వెనక నుంచి ఢీకొంది. అతని కాలు ఫ్యాక్చర్ అవ్వగా.. హైవే అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


## 'ఇస్మార్ట్' పాప.. నాలుగోదైనా హిట్టిచ్చేనా?



ఇస్మార్ట్ పాప.. అంటే టక్కున గుర్తొచ్చేది నభా నటేష్.. ఆ సినిమాతోనే లైమ్ లైట్ లోకి వచ్చిన అమ్మడు.. ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలో బిజీ అవుదామని ట్రై చేస్తున్నారు. రీసెంట్ గా డార్లింగ్ సినిమా చేసిన బ్యూటీ.. ఇప్పుడు స్వయంభూలో యాక్ట్ చేస్తున్నారు. అయితే మరో ఇస్మార్ట్ పాప కావ్య థాపర్ కూడా ఉంది కదా.. ఇటీవల రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన అందచందాలతో అలరించి మరో ఇస్మార్ట్ పాపగా మారిపోయారు. అయితే మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఇస్మార్ట్ పాప కావ్య థాపర్.. పతాంజలి, మేక్ మై ట్రిప్, కోహినూర్ వంటి ఫేమస్ బ్రాండ్లకు వర్క్ చేశారు. 2013లో హిందీ షార్ట్ ఫిల్మ్ తత్కాల్ తో యాక్టింగ్ కెరీర్ ను మొదలు పెట్టారు. ఆ సమయంలో అనేక యాడ్స్ లో కూడా కనిపించారు. ఆ తర్వాత ఈ మాయ పేరేమిటో మూవీతో 2018లో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ నెక్స్ట్ ఇయరే కోలీవుడ్ లోకి మార్కెట్ రాజా ఎంబీబీఎస్ సినిమాతో అడుగుపెట్టారు. యంగ్ హీరో సంతోష్ శోభన్ తో కలిసి ఏక్ మినీ కథ మూవీ చేసిన కావ్య.. మంచి హిట్ అందుకున్నారు. తెలుగు ఆడియన్స్ కు బాగా చేరువయ్యారు. ఆ తర్వాత ఏడాది మిడిల్ క్లాస్ లవ్ తో బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం తెలుగు, తమిళ సినిమాల్లో వరుసగా అవకాశాలు అందుకుంటున్నారు. గత ఏడాది విజయ్ సేతుపతి బిచ్చగాడు-2లో నటించిన కావ్య థాపర్.. 2024లో ఇప్పటికే నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సందీప్ కిషన్ ఊరు పేరు భైరవ కోన మూవీలో నటించిన కావ్య థాపర్.. యావరేజ్ హిట్ అందుకున్నారు. ఆమె రోల్ కు సినిమాలో పెద్దగా స్కోప్ లేదని చెప్పాలి. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ ఈగల్ లో యాక్ట్ చేశారు. తన యాక్టింగ్ తో మెప్పించినా హిట్ అందుకోలేకపోయారు. రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ లో కనిపించారు. తన లుక్స్ తో అలరించిన అమ్మడికి రిజల్ట్ విషయంలో మాత్రం నిరాశే మిగిలింది. అలా మూడు చిత్రాలు చేసినా హిట్ సాధించలేకపోయారు. ఇప్పుడు దసరా కానుకగా విశ్వం మూవీతో శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చారు కావ్య థాపర్. మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా నటించిన ఆ మూవీకి శ్రీను వైట్ల దర్శకత్వం వహించారు. సినిమాలో అందచందాలతో గ్లామరస్ గా సందడి చేశారు కావ్య. సాంగ్స్ లో అదరగొట్టేశారు. యాక్టింగ్ తో మెప్పించారు. మరి 2024లో నాలుగో సినిమాతో వచ్చిన కావ్య ఈసారైనా హిట్ అందుకుంటారేమో చూడాలి. దసరా సెలవులు కాబట్టి కంప్లీట్ అయ్యాకే తెలుస్తుంది!

సినీ వాయిస్ CINEMA

## అందాల నభా దేవి సొగసు చూడ తరమా!



సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచు కుందువటే' సినిమాతో 2018లో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే అందంతో పాటు నటిగా మంచి మార్కులు సొంతం చేసుకుంది. చలాకీ అమ్మాయి, క్యూట్ పక్కిటి అమ్మాయి అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న నభా నటేష్ వరుసగా పలు తెలుగు సినిమాల్లో నటించింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఈమె పోషించిన పాత్ర చాందిని పాత్రను ప్రేక్షకులు ఓన్ చేసుకుని భలే ఉందంటూ ప్రశంసలు కురిపించారు. ఆ సినిమా తర్వాత టాలీవుడ్‌లో బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ కరోన మొత్తం మార్చేసింది. కరోనా కారణంగా ఒకటి రెండు ఆఫర్లు చేతి వరకు వచ్చి క్యాన్సల్ అయ్యాయి. అయినా పట్టు వదలకుండా వరుసగా సినిమాలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తాజాగా డార్లింగ్ అనే వెబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ మరోసారి తన నటనతో మెప్పించింది. అందులో విభిన్నమైన పాత్రను పోషించి నటనకు ఆస్కారం ఉండటంతో దుమ్ము రేపింది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈమె రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి అందమైన ఫోటోలు షేర్ చేసింది. ఈసారి నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలు ప్రత్యేకంగా నిలిచాయి. ఒక దేవ కన్య, దేవి రూపంలో అలంక రించుకుని, విభిన్నమైన చీర కట్టులో కనిపించడం ద్వారా నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ కి టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆఫర్లు తగినంతగా రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా నభా అందాల ఆరబోత ఫోటోలు కాకుండా సినిమాల్లో ఆమె అందం, నటన చూసే అవకాశం దక్కాలని ఫ్యాన్స్ కోరుకుం టున్నారు. తాజా ఫోటో షూట్ లో నభా నటేష్ నడుము అందం చూపిస్తూ, కేరళ సాంప్రదాయ వస్త్రాల్లో కనిపించడంతో పాటు, ముక్కుకు అందమైన ముక్కెర, లూజ్ హెయిర్ తో పూలు ధరించి నభా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముందు ముందు ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు మరిన్ని రానున్నాయి. అయినా ఈ ఫోటోలు మాత్రం చాలా స్పెషల్ అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. నభా ప్రస్తుతం స్వయంభూ అనే సినిమాలో నటిస్తూ ఉంది. ఆ సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశం ఉంది.

## వేట్టయన్ బాక్సాఫీస్ రికార్డ్.. టాప్ 4లోనే..



సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయన్' మూవీతో అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇక ఈ సినిమాకి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కథ బాగున్నా కూడా దానిని చెప్పే విధానంలో దర్శకుడు టీజే జ్ఞాన్ వేల్ కొంత తడబడ్డారని అంటున్నారు. అయితే ఓ వర్గం సూపర్ స్టార్ అభిమానులు మాత్రం సినిమా కొత్తగా ఉందనేలా కామెంట్ చేస్తున్నారు. కాబట్టి బాక్సాఫీస్ రిజల్ట్ ఎలా ఉంటుందనేది ముందే చెప్పడానికి వీలు లేదు. ఈ దసరా హాలిడేస్ లో 'వేట్టయన్' కి పోటీ ఇచ్చే రేంజ్ సినిమా కోలీవుడ్ లో పడలేదు. దీంతో కచ్చితంగా ఈ మూవీ మంచి వసూళ్లు అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే 'వేట్టయన్' మూవీ మొదటి రోజు వరల్డ్ వైడ్ గా 75 కోట్ల వరకు కలెక్ట్ చేసి ఉంటుందని అంచనా వేశారు. అయితే ఈ సినిమా థియేటర్స్ ఆక్యుపెన్సీ పరంగా చూసుకుంటే 60 నుంచి 65 కోట్ల వరకు వసూళ్లు అయ్యి ఉండొచ్చని అంటున్నారు. తమిళనాడులో 'వేట్టయన్' మూవీ థియేటర్స్ ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉంది. నార్త్ ఇండియాలో తక్కువగా ఉంది. యూఎస్ లో 3 మిలియన్ డాలర్స్ వరకు ఈ చిత్రం వసూళ్లు చేసి ఉంటుందని భావిస్తున్నారు. అలాగే కర్ణాటక, తెలుగు రాష్ట్రాలలో 9 నుంచి 10 కోట్ల మధ్యలో కలెక్షన్స్ ఉంటాయని, కేరళలో 3 కోట్ల వరకు వసూళ్లు చేసి ఉంటుందని, నార్త్ అమెరికాలో కోటి రూపాయిల వరకు కలెక్షన్స్ వచ్చాయని ట్రేడ్ పండితులు లెక్కలు వేస్తున్నారు.

### టెస్టు క్రికెట్ లో శతాబ్దంలో తొలిసారి..

# ఇంగ్లండ్ రికార్డుల మోత



శభాష్ ఇంగ్లండ్.. టెస్టులకు బజ్ బాల్ క్రికెట్ పరిచయం చేసిన ఆ జట్టు.. విదేశంలో ఆడుతూ అద్భుతం చేసింది.. పాపం పాకిస్థాన్.. సొంతగడ్డంపై తొలిసారి బంగ్లాదేశ్ కు టెస్టు సిరీస్ కోల్పోయింది.. అదికూడా తొలి టెస్టులో చరిత్రలో తొలిసారి పది వికెట్ల తేడాతో పరాజయం పాలైంది.. ఆ పరాభవం నుంచి కోలుకోకముందే ఇప్పుడు మరింత దారుణంగా ఓడిపోతోంది.. పైగా తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 500 పైగా పరుగులు చేసినప్పటికీ ఓటమిని తప్పించుకోలేకపోతోంది. ఇప్పటికే బంగ్లాదేశ్ దెబ్బకు పాక్ జట్టు పరిస్థితి తలకిందులైంది. ఇప్పుడు ఇంగ్లండ్ పైనా ఓడితే ఎలా ఉంటుందో? ఒకే టెస్టు.. సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ పాకిస్థాన్ లోని ముల్తాన్ లో ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్-పాక్ టెస్టు చిరస్మరణీయం అనడంలో సందేహం లేదు. ఇది టెస్టు మ్యాచ్ చరిత్రలో 2553వ మ్యాచ్. ఇందులో ఇంగ్లాండ్ రికార్డులు బద్దలుకొట్టింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్ 556 పరుగులకు ఆలౌటైంది. అబ్దుల్లా షఫీక్ (102), షాన్ మసూద్ (151), సల్మాన్ ఆగా (104) సెంచరీలు కొట్టారు. బదులుగా ఇంగ్లండ్ పరుగుల వానతో హోరెత్తించింది. మిడిలార్డర్ బ్యాటర్లు జో రూట్ (262బీ 375 బంతుల్లో 17ఐ4), హ్యారీ బ్రూక్ (317బీ 322 బంతుల్లో 29ఐ4, 3ఐ6) ఏకంగా డబుల్, ట్రిపుల్ సెంచరీలు కొట్టేశారు. గురువారం నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 492/3తో ఆట కొనసాగించిన ఇంగ్లాండ్.. 150 ఓవర్లలో 823/7 వద్ద డిక్లేర్ చేసింది. గురువారం 49 ఓవర్లలోనే 331 పరుగులు బాదేసింది. దీంతో తొలి ఇన్నింగ్స్ లో పాక్ పై 267 పరుగుల ఆధిక్యం లభించింది. ఇక రెండో ఇన్నింగ్స్ లో పాక్ బ్యాటర్లు విఫలమయ్యారు. %ూశ్రీంశీ =ఘుం% - ఓరి నితీ'షో'..నక్క తోక తొక్కావ్ పో..తెలుగు యువ క్రికెటర్ మహా లక్కు 800పైగా నాలుగో సారి మాత్రమే.. టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్ లో జట్టు 800 పైగా స్కోరు చేయడం ఇది నాలుగోసారి మాత్రమే. ఇందులో మూడుసార్లు ఇంగ్లండ్ ఉండడం విశేషం. భారత్ పై 1997లో శ్రీలంక 952/6 కు డిక్లేర్ చేసింది. ఇదే ఇప్పటివరకు అత్యధిక స్కోరు. ఇక 1938లో ఇంగ్లండ్ 903/7 డిక్లేర్డ్ (ఆస్ట్రేలియాపై), 1930లో 849 ఆలౌట్ (వెస్టిండీస్) స్కోర్లు చేసింది. అయితే, 2000 సంవత్సరం తర్వాత టెస్టుల్లో ఒక జట్టు 800 స్కోరు అధిగమించడం ఇదే మొదటి సారి. అరుదైన ట్రిపుల్.. టెస్టుల్లో అరుదుగా కనిపించే ట్రిపుల్ సెంచరీని ఇంగ్లండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (317) సాధించాడు. ట్రిపుల్ కొట్టిన 20వ బ్యాటర్ గా నిలిచాడు. ఇంగ్లండ్ తరఫున ట్రిపుల్ సెంచరీ చేసిన ఆరో బ్యాట్స్ మన్. రూట్, బ్రూక్ నాలుగో వికెట్ కు జోడించిన 454 పరుగులు టెస్టుల్లో ఇంగ్లండ్ తరఫున అత్యుత్తమ భాగస్వామ్యం. సుదీర్ఘ ఫార్మాట్ చరిత్రలో నాలుగోది. 2006లో దక్షిణాఫ్రికాపై కుమార సంగక్కర, మహేల జయవర్దనె 624 పరుగుల రికార్డు పార్ట్ నర్ షిప్ నెలకొల్పారు. ఇక ఇంగ్లండ్ తో తాజా టెస్టులో ఆరుగురు పాకిస్థాన్ బౌలర్లు 100 పైగా పరుగులు ఇచ్చారు. 2004లో జింబాబ్వే (శ్రీలంకపై) జట్టు బౌలర్లు మాత్రమే ఇంత భారీగా పరుగులిచ్చారు.

కొసమెరుపు: పాకిస్థాన్- ఇంగ్లండ్ తొలి టెస్టుకు శుక్రవారం ఐదో రోజు. ప్రస్తుతం పాకిస్థాన్ 80 పరుగులు వెనుకబడి ఉంది. సల్మాన్ ఆగా, ఆమేర్ జమాల్ పోరాడుతున్నారు.

క్రీడా వాయిస్

## తొలి వన్డే డబుల్ సెంచరీ.. ఆపై ప్రఖ్యాత స్టేడియంలో 14 ఏళ్లకు మ్యాచ్

టెస్టుల్లో డబుల్ సెంచరీ చేయడమే పెద్ద విశేషం.. ఇక వన్డేల్లో డబుల్ సెంచరీనా? చాన్సే లేదు.. అనుకుంటున్న రోజుల్లో.. అది కూడా ప్రపంచ దిగ్గజ బ్యాట్స్ మన్ బ్యాట్ నుంచి ఓ చరిత్ర నమోదైంది.. ఇక ఆ తర్వాత 13 సార్లు రిపీట్ అయింది. అయితే, తొలిసారి చరిత్రకు వేదికగా నిలిచిన ఆ స్టేడియంలో పద్నాలుగున్నర ఏళ్లుగా ఒక్క మ్యాచ్ కూడా జరగలేదు. అదో అనుభూతి.. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్. సంస్థానాధీశుల నగరం ఇది. ఒకప్పుడు గ్వాలియర్ మహారాజులే భారత్ లో క్రికెట్ ప్రోత్సహించారు. అలాంటి నగరంలో క్రికెట్ మ్యాచ్ అంటే ఒకప్పుడు ఏదో తెలియని భావనతో గూస్ బంప్స్ వచ్చేవి. అలాంటి గ్వాలియర్ లో 2010 ఫిబ్రవరిలో భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ తొలి వన్డే డబుల్ సెంచరీని నమోదు చేశాడు. అప్పట్లో డేల్ స్టెయిన్ బౌలింగ్ సచిన్ డబుల్ సెంచరీ మార్క్ కు చేరగానే అందరూ అహో అని కీర్తించారు. ఇక సచిన్ చూపించిన మార్గంలో చెలరేగి ఆడి 10 మంది ఆటగాళ్లు వన్డేల్లో డబుల్ సెంచరీలు కొట్టారు. మొత్తం 14 డబుల్ సెంచరీల్లో టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మనే మూడు కొట్టడం గమనార్హం. చిత్రం ఏమంటే సచిన్ తొలిసారి డబుల్ సెంచరీ కొట్టిన గ్వాలియర్ లో మళ్లీ అప్పటి నుంచి మ్యాచ్ జరగలేదు. ఆ స్టేడియం ఇదే.. సచిన్



డబుల్ రికార్డ్ సాధించినది గ్వాలియర్ మున్సిపల్ శాఖకు చెందిన రూప్ సింగ్ స్టేడియంలో. ఇక్కడ మొత్తం 12 వన్డేలు జరిగాయి. ఆ తర్వాత మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ తమ సొంత స్టేడియం నిర్మాణం వైపు మొగ్గింది. గ్వాలియర్ నగరం శివార్లలో 30 ఎకరాల్లో కొత్తగా అద్భుత వసతులుతో మైదానాన్ని నిర్మించింది. దాదాపు 30 వేలమంది పట్టే ఈ స్టేడియానికి 'మాధవ్‌రావ్ సింధియా క్రికెట్ స్టేడియం'గా పేరు పెట్టారు. ఈయన ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తండ్రి. సింధియాలు భారత క్రికెట్ కు ప్రోత్సాహం అందించిన వారిలో ము ఖ్యులు. ఇప్పుడు ఇదే మైదానంలో భారత్.. బంగ్లాదేశ్ తో టి20 మ్యాచ్ ఆడనుంది. అదీ గ్వాలియర్ క్రికెట్ చరిత్ర.

# రాకెట్ విడిచిన స్పెయిన్ టెన్నిస్ బుల్!



%మట్టి కోర్టులో తిరుగులేని ఆ టెన్నిస్ రాకెట్ ఇక కనిపించదు.. ప్రపంచ పురుషుల టెన్నిస్ చరిత్రలో ఎందరో గొప్ప ఆటగాళ్లు.. మరెందరో మేటి ఆటగాళ్లు.. కానీ, బంతిని అతడిలా బలంగా కొట్టగల ప్లేయర్ మరొకరు కనిపించలేదు.. మరీ ముఖ్యంగా మట్టి కోర్టును తన ఇంటికి కట్టేసుకున్న మొనగాడు ఇంకొకడు పుట్టడు.. స్పెయిన్ నుంచి మహిళా, పురుష టెన్నిస్ ప్లేయర్లు వచ్చారు.. టైటిల్స్ కొట్టారు. సెర్గీ బ్రుగెరా, అరంటా శాంచెజ్ వికారియో, ముగురుజా వంటివారున్నారు. కానీ, అతడు మాత్రం వీరందరినీ మించిన వాడు. స్పెయిన్ బుల్..బుల్ ఫైట్ అంటే స్పెయిన్ అందరికీ గుర్తొస్తోంది. అదే దేశం నుంచి సరిగ్గా 20 ఏళ్ల కిందట దూసుకొచ్చాడు రఫెల్ నాదల్. తన పవర్ గేమ్ తో అభిమానులను సంపాదిం చుకున్నాడు. ఇక స్పెయిన్ నుంచి వచ్చినా.. నాదల్ ను ఫ్రాన్స్ ఆటగాడు అనాలేమో.. ఎందుకంటే.. ఫ్రెంచ్ ఓపెన్ లో అతడి దూకుడు అలా ఉండేది. మట్టి కోర్టుపై జరిగే ఈ గ్రాండ్ స్లామ్ లో నాదల్ ది తిరుగులేని రికార్డు. ఇప్పటివరకు 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించగా ఇందులో 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్సే. రెండుసార్లు ఆస్ట్రేలియన్, రెండుసార్లు వింబుల్డన్ నెగ్గాడు. యూఎస్ ఓపెన్ ను నాలుగుసార్లు గెలుచుకున్నాడు. మొత్తం మీద అత్యధిక గ్రాండ్ స్లామ్ టైటిల్స్ కొట్టిన టెన్నిస్ ప్లేయర్లలో రెండో స్థానంలో ఉన్నాడు.

ఇక సెలవ్..కొంత కాలంగా గాయాలతో బాధపడుతున్న నాదల్ ప్రొఫెషనల్ టెన్నిస్ కు గుడ్ బై చెప్పాడు. వచ్చే నెలలో జరగనున్న డేవిస్ కప్ ఫైనల్ తనకు చివరిది అని ప్రకటించాడు. నాదల్ 1986 జూన్ 3న స్పెయిన్ లో పుట్టాడు. 15 ఏళ్ల వయసుకే.. 2001లో అంతర్జాతీయ టెన్నిస్ లోకి వచ్చాడు. 19 ఏళ్లకే తొలి టైటిల్ (2005-ఫ్రెంచ్ ఓపెన్) కొట్టాడు. వాస్తవానికి ఓ దశలో నాదల్ జోరు చూస్తే అత్యధిక గ్రాండ్ స్లామ్ లు (25) కొట్టేవాడిలా కనిపించాడు. కానీ గాయాలు అతడి కెరీర్ ను దెబ్బతీశాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com